neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

మన కోసం మన వార్త




తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 24 శుక్రవారం, ఏప్రిల్ 2026 సంపుటి : 15 సంచిక :351 పేజీలు 12 వెల : 5/-

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**నీలగిరి వార్త, సూర్యాపేట:**



అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డు త్వరలో అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం తన చాంబర్ లో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం లోగా దరఖాస్తు చేయని పాత్రికేయులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, వజ్జే వీరయ్య, షేక్ సైదా, కోల నాగేశ్వరరావు, ఎండి.ఖలీల్ అహ్మద్, డాక్టర్ బంటు కృష్ణ, రెబ్బ విజయకుమార్, శంకరమంచి రవీందర్ శర్మ, బత్తుల మల్లికార్జున్, బుక్క ఉపేందర్ లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువ సమర్పించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దర్శనం మల్లేశం, జిల్లా పౌర సంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు ఉన్నారు.

# అదనపు ఎస్పీ బి. చైతన్య రెడ్డి కి ఘన వీడ్కోలు

## ఏఎస్పీ సేవలు జిల్లా పోలీస్ శాఖకు ఆదర్శప్రాయం -- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో పదోన్నతిపై సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయిన అదనపు ఎస్పీ బి. చైతన్య రెడ్డి కి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని ఆమెకు సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బి. చైతన్య రెడ్డి కామారెడ్డి సబ్‌డివిజన్‌లో పనిచేసిన కాలంలో విధి నిర్వహణలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా "ఖఅఎం ఔఅ్ష్ర ఖష్టుఎఱ" మరియు "ఞుటవ ఖుఝుతీవసఎఎ" వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా పోలీస్ వ్యవస్థను ప్రజలకు, చిన్నారులకు మరింత చేరువ చేయడంలో ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. జిల్లాలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, నేర నియంత్రణలో భాగంగా విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడంలో ఆమె పోషించిన పాత్ర ఎంతో కీలకమని ఎస్పీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. గతంలో కురిసిన భారీ వర్షాల సమయంలో గురు రాఘవేంద్ర కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నప్పుడు, ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తున్న అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో బి. చైతన్య రెడ్డి ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి, స్వయంగా జెసిబి ద్వారా వరద ఉధృతిలోకి వెళ్లి బాధితులను సురక్షితంగా రక్షించిన ఘటన ఆమెలోని అంకితభావాన్ని, సాహసాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. షీ టీమ్స్ ద్వారా మహిళా రక్షణకు పెద్దపీట వేయడమే కాకుండా, కేసుల దర్యాప్తులో అత్యంత నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చడంలో ఆమె ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సహచర అధికారుల అభినందనల మధ్య ఎంతో భావోద్వేగంగా జరిగిన ఈ కార్యక్రమంలో, జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున ఆమెను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పదోన్నతిపై వెళ్తున్న ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆమె సేవలు సమాజానికి మరింత మేలు చేకూర్చాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతిని "రాష్ట్ర పండుగగా" ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని ఇకపై అధికారికంగా "రాష్ట్ర పండుగగా"నిర్వహిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే ఈ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ ఏడాది తేదీ: ఏప్రిల్ 26న రాష్ట్ర పండుగగా అమ్మవారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. శ్రీ వాసవీ మాత జయంతిని అధికారికంగా ప్రకటించి, ఆర్యవైశ్యుల చిరకాల కోరికను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపిన కాల్వ సుజాత గుప్త,మరియు ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి ఆర్యవైశ్య సమాజం పక్షాన డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. అహింస,త్యాగానికి ప్రతిరూపమైన వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# వేసవి క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి.

హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.


మే 1 నుండి 31 వరకు వివిధ క్రీడాంశాల్లో ఉచిత శిక్షణ.

క్రీడల నిర్వహణ అధికారిగా బల్దియా ఎస్ ఎఫ్ ఓ కు బాధ్యతలు.

ఆసక్తి గల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్న కలెక్టర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యం లో ఇండోర్ స్టేడియం లో వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ -2026 ను నిర్వహిస్తున్నట్లు హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భం గా కలెక్టర్/ కమిషనర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం లో మే 1 నుండి 31 వరకు బాడ్మింటన్, జూడో, క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్ యోగ క్రీడాంశాల్లో పిల్లలకు ఉచితం గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అర్హులైన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థి ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ తో పాటు సంబంధిత ధృవ పత్రాలను జతచేసి ఈ నెల 26 - 28 తేదీ సాయంత్రం 5 గం. లోగా జీ డబ్ల్యూ ఏం సి ఇండోర్ స్టేడియం లో అందజేయాలని, ఈ క్రీడల నిర్వహణ అధికారిగా బల్దియా ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వర్ రావు వ్యవహరిస్తారని , వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్-2026 నిర్వహణ లో భాగం గా వివిధ క్రీడాంశాల్లో అర్హత అనుభవం కలిగిన (కోచ్ లు) శిక్షకులు /సీనియర్ ఆటగాళ్ల లచే నిర్వహించబడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని బల్దియా పరిధి లో గల విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, సందేహాల నివృత్తి తో



పాటు మరిన్ని వివరాల కోసం 9849909333, 9701999651, 8522995960, 9032504143 నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ జన్మదిన వేడుకలు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని...

భీమేశ్వర స్వామికి కోడె మొక్కు ప్రత్యేక పూజలు చేసిన పట్టణ పార్టీ నాయకులు

కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పుట్టినరోజు పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధాలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వామివారికి కోడె మొక్కు ప్రత్యేక పూజలు నిర్వహించారు చల్మెడ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కెసిఆర్ సారాధ్యంలో రాష్ట్రం కేటీఆర్ సారధ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా, చల్మెడ సారథ్యంలో వేములవాడ నియోజకవర్గం సుభిక్షంగా ఉండబోతుందని, వేములవాడ రాజన్న ఆశీస్సులు బిఆర్ఎస్ పార్టీపై ఎల్లప్పుడూ ఉంటాయని వారు తెలిపారు. అనంతరం ఆలయ పరిసరాలలో ఉన్న యాచకులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

**పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ నాయకులందరూ

రక్త దానం చేసి ప్రాణదాతగా నిలిచారు. సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, లింగంపల్లి హరీష్, నీరటి మల్లేశం, సయ్యద్ ఉమర్, పబ్బ మహేష్, సయ్యద్ షాహిద్, తీగల హరీష్ గౌడ్, పెద్దిరాజు, ఎక్కల దేవి గణేష్ యాదవ్, అఖిలేష్ గౌడ్, కేవీ మహేష్ రెడ్డి తదితరులు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. చల్మెడ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, గోలి మహేష్, జోగిని శంకర్, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, కొండ కనకయ్య, గూడూరు మధు, సలీం, నీరటి మల్లేశం, లైసెట్టి మల్లేశం, రేగుల రాజేశం, ఉల్లెందుల హనుమంతు, నిమ్మశెట్టి రాజు, పబ్బ మహేష్, సంజీవ్, కనకయ్య, పెద్దిరాజు, మంత సందీప్, రాధా కిషన్ రావు, రాపెల్లి రాంబాబు, నాగుల రాముగౌడ్, మెండే రాజు, లింగం రాకేష్, సయ్యద్ ఉమర్, రఫిక్, బొల్లం దేవరాజు, జేపీ రావు, ఎక్కల దేవి గణేష్, మణికంఠ, తీగల హరీష్ గౌడ్, టీ. హరీష్, ప్రేమ్ చారి, అనీల్, తదితరులు ఉన్నారు.











# సాయిగాయత్రి విద్యాలయంలో విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**సమాజంలో వెలకట్టలేని ఆస్తి విద్య మాత్రమే. తహసిల్దార్ వి సరిత**

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఏప్రిల్ 23**

మునగాల:నేటిసమాజంలో వెలకట్టలేని ఆస్తి విద్య మాత్రమేనని అలాంటి విలువైన విద్యను మన పిల్లలకు అందించేందుకు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు కృషి చేయాలని అప్పుడే సమసమాజ నిర్మాణం జరిగి కుల మత వర్గ తారతమ్యాలు ఎక్కువ తక్కువ అనే బేదాభిప్రాయాలు తొలగిపోయి మన పల్లెలు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని స్థానిక తహసీల్దార్ వి,సరిత అన్నారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక సాయి గాయత్రి విద్యాలయనందు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా పాఠశాల నందు నిర్వహించిన పరీక్షల్లో మరియు ఆటల్లో పాటల్లో వివిధ కార్యక్రమాలలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆమె సర్టిఫికెట్లు మరియు బహుమతులు ప్రధానం చేశారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమెమాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి ప్రతిభ మాత్రమే కొలమానం అని విద్యార్థిని విద్యార్థులు , ఆటల్లో పాటల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో చదువుల్లో అన్ని రంగాలలో ముందుండాలన్నారు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వీలైనంతవరకుతమ యొక్క పిల్లలకు సామాజిక మాధ్యమాలు, టీవీలు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని తమ యొక్క చదువుల్లో సమాచారాన్ని విజ్ఞానాన్ని పెంచుకునేందుకుకు మాత్రమే సెల్ ఫోన్ ని వినియోగించాలని అదేవిధంగా, పిల్లలపై ఒత్తిడి లేని చదువుని అందించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె సూచించారు,
ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఢ ప్రిన్సిపల్ అర్వపల్లి ఉషారాణి శంకర్, ప్రభాకర్ రెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వడదెబ్బ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం భరోసా





**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 23**

రోజురోజుకూ పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. పెరుగుతున్న ఎండలతో వడదెబ్బ మరణాలు సంభవిస్తున్నాయి. వడదెబ్బతో మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నుంచి రూ. 4లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది.

**పరిహారం పొందేందుకు కావాల్సిన పత్రాలు**

మరణానికి వడదెబ్బ కారణమని తెలిపే పోస్టు మార్టం రిపోర్టు పోలీస్ స్టేషన్ లో నమోదైన ఎఫ్ఐఆర్ జిరాక్స్ గ్రామ పంచాయతీ జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం మరణించిన రోజున ఎండ తీవ్రత అధికంగా ఉన్నట్లు వాతావరణ శాఖ నుంచి ధ్రువీకరణ పత్రం

**దరఖాస్తు విధానము**

అర్హులు సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి. ఆ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కలెక్టర్ తుదిఆమోదం తెలుపుతారు. కలెక్టర్ ఆమోదం పొందిన వెంటనే పరిహారం మొత్తం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమవుతుంది. వడదెబ్బ మరణాల విషయంలో జాప్యం లేకుండా త్వరితగతిన సహాయం అందేలా చూడాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది...

# వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 23:**



మండలంలోని దామెర గ్రామంలో గురువారం అంగరంగ వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూజారుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లలు, పెద్దలు కలిసి రథోత్సవం లాగారు. భక్తులు స్వామి వారికి కట్న కానుకలు 57,209/- సమర్పించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మహిళలు డీజే ,ఆటపాటలతో అలరించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఎటువంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ ఐ కె. లింగారెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ స్థానిక గ్రామ సర్పంచ్ జిల్లా శోభ సహదేవ్ ఉప సర్పంచ్ కాటబోయిన శంకర్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తుంది







**పరిసర గ్రామాల విద్యార్థులకు ఎల్ వి ఫౌండేషన్ బస్ సౌకర్యం కల్పిస్తుంది : చైర్ పర్సన్ భాస్కర్**

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 23:**

?ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ భాస్కర్ అన్నారు. గురువారం గట్టుపల్ మండలం తేరటుపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు చిలుకూరి కేశవ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్నం భోజన సౌకర్యాలతో పాటు పేద విద్యార్థులకు ఉత్తమ వేదికగా నిలుస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు గట్టుప్పల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల తోపాటు తెరట్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు పరిసర గ్రామాల పేద విద్యార్థుల కోసం ఈ ఎల్ వి ఫౌండేషన్ ద్వారా బస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో?మంచి విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారమ్స్ అందిస్తూ నాణ్యమైన భోజనం సమకూరుస్తున్నామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. స్కూల్ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ఈ యల్ వి ఫౌండేషన్ సిద్ధంగా ఉందని అన్నారు. అదేవిధంగా నా సొంత గ్రామమైన తేరేటుపల్లి గ్రామాన్ని గతంలోనే దత్తత తీసుకున్నానని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవభావాన్ని అలవర్చుకొని ప్రజాసేవలో ముందు ఉండాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు చిలుకూరి కేశవకు ఈఎల్వి భాస్కర్ శాలువా కప్పి మెమొంటుతో పాటు భగవద్గీతను అందజేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి ఉన్నత శిఖరాలకు అధిరోహించే విధంగా విద్యను అభ్యసించిన రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు సమాజం పట్ల అపార అనుభవం ఉంటుందని,ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వచ్చిన మా ఫౌండేషన్ కు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అమృతదేవి,ఈ ఎల్ వి ఫౌండేషన్ కన్వీనర్ అశోక్, గ్రామ సర్పంచ్ సింగం వెంకటేశం, ఉపసర్పంచ్ బొట్టు శివకుమార్,పంచాయతీ సెక్రెటరీ శివకుమార్, మాజీ ఎంపిటిసి గౌరిగేనత్తయ్య, మాజీ సర్పంచ్ మలిగేశ్రీశైలం, శేరి గూడెం సర్పంచ్ పంకర్ల ప్రభాకర్,వీరమల్ల యాదయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ వర్కాల అశోక్, ఓర్సు నరసింహ, సింగం శేఖర్, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.
?

# కొత్తగూడెంలోజరిగే తెలంగాణ రాష్ట్రరైతుసంఘం"రాష్ట్రమూడో మహాసభలకు హాజరైన"

**తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు"**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 23**

మునగాల: ఏప్రిల్ 23, 24, 25, తేదీలలో కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర మూడో మహాసభలకు సిపిఎం పార్టీ మునగాల మండల కార్యదర్శి తెలంగాణరాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు హాజరయ్యారు, మూడు రోజులు ఆ మహాసభలో జరిగే విషయాలపై చర్చలు జరిపి అవగాహన సదస్సులు కల్పించడంలో రైతులకు కూలీలకు వ్యవసాయ కార్మికసంఘం విధివిధానాలను, రూపుదిద్ది కార్మికులకు అందించడమే ముఖ్యఉద్దేశమని బుర్రి శ్రీరాములు అన్నారు,ఈమహాసభలకు వేలాదిమంది ప్రతినిధులు పాల్గొనడంజరిగిందని, ఈసందర్భంగా వారు తెలిపారు.




# వాసవి మాత జయంతి రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షణీయం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**ఆధ్యాత్మిక వేత్త వంగపల్లి అంజయ్య స్వామి**





తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అహింసా మూర్తి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారంలో లో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి మాట్లాడుతూ , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ప్రతి సంవత్సరం వైశాఖ శుక్లపక్ష దశమి నాడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వమే అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు ప్రకటించడం పట్ల ఆర్యవైశ్య సంఘం తరఫున స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆర్యవైశ్య సమాజంలో ఉన్న నిరుపేదలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని, నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కార్పొరేషన్ ద్వారా నిరుపేదలకు తక్కువ వడ్డీ రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు

# వేములవాడలో ఘనంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
కేసీఆర్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన నేతలు
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయంలో నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ఆలయంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయం ముందు నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ మ్యకల రవి మాట్లాడుతూ.. చల్మెడ లక్ష్మీనరసింహారావు రానున్న రోజుల్లో ఎమ్మెల్యేగా గెలుపొంది, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు చల్మెడ నాయకత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు - శోభమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారికి పార్టీ శ్రేణులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, రెడ్డవేని పరశురాములు, సునీత రాజిరెడ్డి, సంజన మహేష్, బోట్ల కుమార్ వెంకటరమణరావు, రంగు రాములు నరేష్ తో పాటు పలు గ్రామాల శాఖ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం టి పి సి సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని గుమస్తా కాలనీ 19వ వార్డులోని నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ద్వారా నిరుపేదలకు అండగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందున్నారు సొంత స్థలం లేని వారికి ఇల్లా నిర్మాణం కోసం త్వరలో ప్రభుత్వము ఒక ప్రకటన చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్, క్రీడా అధ్యక్షులు నర్సాగౌడ్, మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, సలీం, పిడుగు సాయిబాబా,మామిళ్ళ రమేష్, రవీందర్ గౌడ్, కోటేశ్వర్, మెహర్ బాబా గౌడ్, రాజశేఖర్, బండారి శ్రీకాంత్,బల్ల శ్రీనివాస్, పందు శ్రీకాంత్, రాహుల్ ఉన్నారు.



## యం. ఏ నగర్ లో నూతన కమ్యూనిటీ భవన పూజ కార్యక్రమం

**మియాపూర్ నీలగిరి వార్త..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని యం .ఏ నగర్ కాలనీ ఓంకార క్షేత్రంలో నూతన కమ్యూనిటీ భవన నిర్మాణా పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించగా, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కమ్యూనిటీ భవనం నిర్మాణం పూర్తయితే స్థానికులకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి తాను ఎప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, కాలనీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లిలో ఆలయాల పుష్కర వేడుకలలో పాల్గొన్న బండి రమేష్..

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ లో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి శ్రీ భవాని శివ శంకర స్వామి వారి దేవాలయ ద్వితీయ పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండిరమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ వారు బండి రమేష్ ను శాలువాతో సత్కరించారు. ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను బండి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈనెల 26న బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, తూము వేణు, దినేష్ కుమార్, గంధం రాజు, మస్తాన్ రెడ్డి,రంగా మోహన్, కనకయ్య, బాలరాజు, కృష్ణ మూర్తి, గోపాల్ రెడ్డి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.



# వెయ్యేళ్ళ చరిత్ర మేల్కొంటోంది

**-ఓరుగల్లు కళకళలాడుతోంది**
**కాకతీయ జాతర వచ్చేస్తోంది**

**-ఓరుగల్లులో కాకతీయుల వైభవం మళ్లీ వెలుగులోకి**

**"కాకతీయ కళల జాతర"కు రంగం సిద్ధం**

**-మే 8నుండి10 వరకు మూడు రోజుల మహాసాంస్కృతిక సమ్మేళనం**

**-ఉచిత ప్రవేశం -- యువతలో సంస్కృతిచైతన్యానికి పెద్ద పీఠ**

**-ఈ జాతర కాకతీయుల వైభవానికి ప్రతిధ్వని**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

వెయ్యేళ్ల చరిత్రను ఒడిసిపట్టుకున్న కాకతీయుల సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా "కాకతీయ కళల జాతర" పేరుతో ఓరుగల్లు సాంస్కృతిక సమ్మేళనం మే 8, 9, 10 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నారు స్థానిక సంస్కృతి సంప్రదాయ కళలను ప్రోత్సహించి ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పాలనే లక్ష్యంతో చేతన కళావేదిక ఆధ్వర్యంలో ఈ మహోత్సవం జరుగుతోంది ఆధ్యాత్మిక శోభ గొలుసుకట్టు చెరువుల జలసంపద అద్భుత శిల్పకళలతో వెలుగొందిన ఓరుగల్లు నేల కాకతీయుల కాలం నుంచే విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది పేరిని శివతాండవం వంటి ప్రాచీన నృత్య సంప్రదాయాలు అద్భుత శిల్పకళా నిర్మాణాలు నేటికీ సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి ఈ గడ్డ ఎందరో కవులు కళాకారులు వీరులను ప్రపంచానికి అందించిన ఘనతను సంతరించుకుంది ఈ నేపథ్యంలో యువతలో సాంస్కృతిక చైతన్యం పెంపొందించి రాబోయే తరాలకు ఈ వారసత్వాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు కార్యక్రమానికి ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా అందరికీ అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు ఈ జాతరలో భాగంగా మే 2, 3 తేదీలలో కాకతీయ యూనివర్సిటీ హ్యూమానిటీస్ బిల్డింగ్‌లోని తెలుగు విభాగంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోటీలు నిర్వహించనున్నారు గ్రూప్ ఫోక్ సాంగ్స్ గ్రూప్ ఫోక్ డ్యాన్స్ చిత్రలేఖనం వ్యాసరచన విభాగాల్లో పోటీలు జరుగుతాయి ఇటీవల ఎల్కతుర్తి



మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద దండేపల్లి గ్రామానికి చెందిన కుక్కముడి సురేష్ గడ్డం రాజనర్సు ఆధ్వర్యంలో ఓరుగల్లు కళాశిఖరాలు అధ్యక్షులు జూపాక శివ వర్ధమాన యువ గాయకులతో కలిసి మండలంలో పోస్టర్‌ను ఆవిష్కరించి కార్యక్రమానికి ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "కాకతీయుల గొప్ప చరిత్రను ప్రపంచానికి పరిచయం చేయడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మధు చారి, వేముల శ్రీనివాస్, అడ్డూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు చేతన కళావేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు

## ప్రభుత్వ వైఖరిపై బీజేపీ మండల అధ్యక్షుడి ఆగ్రహం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే ఒక డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విమర్శించారు ఈ ఘటనకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు ఎన్నికల హామీలను విస్మరించి కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారుగాయపడిన డ్రైవర్‌కు మెరుగైన వైద్యం అందించి ఖర్చులను ప్రభుత్వం భరించాలని ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ తరపున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు



## రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి 50 వేల 116 రూపాయలు విరాళంగా

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

హుస్నాబాద్ నియోజకవర్గం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ఈనెల 26, 27, 28 తేదీలలో జరగనుంది. ఎల్కతుర్తి గౌడ సంఘం నాయకులు గౌడ కుటుంబ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి కళ్యాణ మహోత్సవం జరుగుతున్న నేపథ్యంలో మంత్రిని ఆహ్వానించడం జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి నా వంతుగా గా 50 వేల 116 రూపాయలు కానుకలుగా అందజేస్తానని గౌడ సంఘం సోదరులకు తెలియజేశారు. గురువారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులకు 50,116 రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ మా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణానికి కానుకలు అందజేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి కానుకలు అందజేసినందుకు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు కళ్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, కాంగ్రెస్ నాయకులు శీలం అనిల్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య గౌడ్, గోడిశాల యాదగిరి గౌడ్, శనిగరపు వెంకటేష్, డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు ,అంబాల శ్రీకాంత్, జనగాని లక్ష్మీనారాయణ గౌడ్,అర్జున్ గౌడ్, రమేష్ చారి, బుచ్చి రాములు గౌడ్,శ్రీపతి సదానందం, మహేష్ చారి మరియు గౌడ సంఘం నాయకులు గొడిశాల కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు రవి, రాజేష్,సుమన్, విక్రమ్, కుమారస్వామి, శ్రీకాంత్, సురేష్,మహిపాల్,కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి కేశవ్ నగర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి గురువారం చివరి రోజు సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతుల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతి తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను అభినందించి, వారికి బహుమతులు అందజేశారు. అనంతరం రాగం హరి శంకర్ యాదవ్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, గురువుల మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ తమ భవిష్యత్తును వెలుగొందించాలని సూచించారు.విద్యార్థులు బాగా చదివి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, వారి కష్టం వృథా కాకుండా కృషి చేయాలని హితవు పలికారు. సమాజంలో మంచి పౌరులుగా ఎదిగి, కుటుంబానికి గర్వకారణంగా నిలవాలని, ఉన్నత స్థాయికి చేరుకుని ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ప్రేరేపించారు.కార్యక్రమం అనంతరం పాఠశాల అటెండర్‌ను సన్మానించి, ఆమె సేవలను కొనియాడుతూ ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాగం హరి శంకర్ యాదవ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలుతెలిపారు.ఈకార్యక్రమంలోనగేష్,ఈశ్వర్,భీంరాజ్, రవికుమార్, సాయిరాం, అరుణ్, సాంబ, టి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సంకేపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### ముఖ్య అతిథిగా సర్పంచ్ రెడ్డివేణి పరుశరాములు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని సంకేపల్లి గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ రెడ్డవేణి పరుశరాములు ఆధ్వర్యంలో ప్రీప్రైమరీ స్కూల్ పిల్లలకు 3-5 లకు మరియు 5 సంవత్సరాలు పూర్తి నిండిన వారికి గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ జరిపి వారికి ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ఎండాకాలం తీవ్రంగా ఉన్నందున పిల్లలను బయటకు పంపియకుండా చూసుకోవాలని వడదెబ్బతోని ఇబ్బందులు ఎదురవుతాయని తల్లిలకు తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చేర్పించాలని తెలిపారు జిల్లా ఐసిపిసి వింగ్ అధికారి సుష్మ మాట్లాడుతూ బాల్య వివాహాలకు ప్రోత్సహించవద్దని ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినచో 1098 నెంబర్ కు సమాచారం తెలిపాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయులు మల్లారెడ్డి ఉపాధ్యాయులు మాధవి వాలంటరీ కృష్ణవేణి అంగన్వాడి టిచర్లు లక్ష్మి దేవలక్ష్మి సంధ్య ఏఎన్ఎమ్ ఆశ వర్కర్ తల్లులు పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రాఘవేంద్రుని సన్నిధి లో వీరశైవ లింగాయత్ చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్న

**మంత్రాలయం, ఏప్రిల్ 23 నీలగిరి వార్త**

మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ తుల్జాపూర్ స్వప్న వచ్చారు.ఆమెకు వీరశైవ లింగాయత్ జంగమహేశ్వర్లు స్వాగతం పలికారు. ముందుగా ఆమె మంచాలమ్మ దేవికి మంగళ హారతులు ఇచ్చారు.మూల బృందావనాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. రామలింగేశ్వరుడికి జలాభిషేకం చేశారు. మంత్రాలయం లో లింగాయతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ ఆమె సానుకూలంగా స్పందించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రాలయం వీరశైవ లింగాయతులు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి పోస్టులు భర్తీకి దరఖాస్తులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు : కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఖాళీగా ఉన్న అంగనవాడి కార్యకర్త, మరియు సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్టు ప్రాజెక్ట్ అధికారిని నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు కొవ్వూరు పట్టణంలో అంగనవాడి కార్యకర్త -1 7వ వార్డు బొల్లా వారి వీధి ఓపెన్ క్యాటగిరి సహాయకురాలు - 3 10వ వార్డు ఓల్డ్ రామ స్కూల్ ఓపెన్ క్యాటగిరి 20వ వార్డు యానాదుల కాలనీ బిసి బి 16వ వార్డు ఔరంగాబాద్ 2 ఓపెన్ క్యాటగిరి కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలో కార్యకర్త 1 సహాయకురాలు 3 కొవ్వూరు తాళ్లపూడి, చాగల్లు మండలాల్లో అంగన్వాడి సహాయకురాలు ఖాళీలు కొవ్వూరు మండలం ధర్మవరం -3 ఎస్సీ చాగల్లు మండలం ఊనగట్ల -1 ఓపెన్ క్యాటగిరి మార్కొండపాడు- 4 బీసీ -బి గౌరీ పల్లి -1 బిసి- బి తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం -5 ఓపెన్ క్యాటగిరి, మలకపల్లి -5 ఓపెన్ క్యాటగిరి లలో అంగనవాడి సహాయకురాలు పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఈనెల 23 నుంచి మే 2వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు ఇస్తారని మే 2 లోగా వాటిని తిరిగి అందజేయాలని సూచించారు.

## రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు రేషన్ షాపులు వద్ద ప్రజలకు అసౌకర్యాలు కలుపుకుండా తగిన ఏర్పాట్లు చేయాలని వేసవి సమయంలో టెంట్లను ఏర్పాటు చేసి త్రాగునీరు అందించే బాధ్యత రేషన్ డీలర్లు తీసుకోవాలని కొవ్వూరు ఆర్డీవో ఆనందరావు అన్నారు. గురువారం కొవ్వూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు కొవ్వూరు డివిజన్ పరిధిలోని రేషన్ డీలర్లకు డివిజన్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానము మిన్న, అటువంటి అన్నదానం చేసే అవకాశం ప్రభుత్వం రేషన్ డీలర్లకు అప్పగించిందని, రేషన్ బియ్యం అందజేయడంలో సమన్వయం పాటించాలన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు పౌర సరఫరా శాఖ ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ చేస్తుందని వాటిని ప్రజలకు అందించడంలో సమయభావం లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన సమయాన్ని పాటిస్తూ ప్రజలకు సక్రమంగా నిత్యవసర సరుకులను అందజేయాలని రేషన్ షాపుల వద్ద ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి కె పార్వతి, సహాయ పౌరసరఫరాల అధికారి ఎం నాగాంజనేయులు, కొవ్వూరు డిటి ఎం సునీత, నిడదవోలు ఎఫ్ ఐ అనిల్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### సైనిక పాఠశాలకు ఎంపికైన విద్యార్థి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఏప్రిల్ 23 :**

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయురాలు శోభ రాణి, ఉపాధ్యాయులు అన్నారు నారాయణఖేడ్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల అనంతసాగర్ లో 5.వ తరగతి చదువుతున్న కొండా పార్ధ సారధి అనే విద్యార్థి కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ సైనిక పాఠశాలకు ఎంపికయ్యాడు ఈ సందర్బంగా గురువారం పాఠశాలలో కొండా పార్థసారథి అనే విద్యార్థికి, విద్యార్థి తండ్రి కి ఉపాధ్యాయ బృందం పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎక్కం పాండురంగారెడ్డి, జాదవ్ కాశినాథ్, దుర్గం పండరి, గంగమోహన్, పంచాయతీ కార్యదర్శి యాదయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అనంతబాబును అరెస్టు చేయాలని దళిత సంఘాలు నిరసన






**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు బాధ్యతయుతమైన పదవుల్లో ఉండి దళితులకు అండగా నిలబడవలసిన ఎమ్మెల్సీ అనంత బాబు దళిత యువకుడిని హత్య చేసి, మృతదేహాన్ని ఇంటికి పార్సిల్ చేసిన ఘటనలో బెయిల్ ను రద్దుచేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు అన్నారు. గురువారం కొవ్వూరు పట్టణంలోని నాలుగో వార్డు అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వూరు నియోజకవర్గం దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై కూర్చొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు మాట్లాడుతూ దళిత హక్కులను కాలరాస్తూ దళితులపై దాడులకు పాల్పడి హత్యలు చేసిన నాయకులను కఠినంగా శిక్షించి దళితుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం దళిత నాయకులు పెనుమాక జయరాజు మాట్లాడుతూ దళిత యువకుడిని హత్య చేయడమే కాకుండా ఇంటికి మృతదేహాన్ని పార్సిల్ చేసినటువంటి అనంతబాబు బెయిల్ రద్దుచేసి, అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దళితులకు హక్కులను కల్పించారని ఆ హక్కులను ప్రజా ప్రతినిధి అయిన ఎమ్మెల్సీ అనంత బాబు కాలరాస్తూ దళిత యువకుల్ని హత్య చేయడం దుర్మార్గపు చర్యని అటువంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మాల మహాసభ జాతీయ కన్వీనర్ బొంత శ్యామ్ రవి ప్రకాష్ మాట్లాడుతూ అధికార మదంతో ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడిని హత్య చేయడమే కాకుండా మృతదేహాన్ని పార్సిల్ గా ఇంటికి పంపించడం దుర్మార్గపు చర్య అన్నారు, అటువంటి వ్యక్తిని అరెస్టు చేసి శిక్షించకుండా బెయిల్ పై విచ్చలవిడిగా రోడ్లపై తిరిగేలా చేయడం సబబు కాదన్నారు, హత్య కేసులో సాక్షులను మభ్యపెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, సాక్షులు నిజాన్ని నిర్భయంగా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని వారికి రక్షణ కల్పించవలసిన బాధ్యత కోర్టులపై ఉందన్నారు. దళిత ద్రోహి అయిన ఎమ్మెల్సీ అనంత బాబును వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేనిచో దేశవ్యాప్తంగా దళితుల ఐక్య ఉద్యమం చేయడం జరుగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ బొండాడ సత్యనారాయణ,దళిత సంఘాల నాయకులు ఒరిగేటి కాంతారాజు, ఎస్సీ సెల్ నాయకులు కొక్కిరపాటి వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాలుగో వార్డ్ ఇంచార్జ బొంత కిషోర్, మాజీ కౌన్సిలర్ భావన రాజేష్, వగల ప్రతాప్ సోమలక్ష్మి తేరుపల్లి మోహన్ రావు, మాసా శామ్యూల్, నూతలపాటి మనోజ్, తదితర దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల సమస్యల పరిష్కరించాలని ఎమ్మెల్యే కి వినతి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు అంగన్వాడిలకు కనీస వేతనాలు26,000 రూ/- ఇవ్వాలని. అంగన్వాడి సెంటర్లకు మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలని. హెల్పర్ల ప్రమోషన్స్ గైడ్లెన్స్ ఇచ్చిన జీవో 5ను సవరించాలని.పెండింగ్ లో ఉన్న మినీ సెంటర్ మెయిన్ సెంటర్ గా మార్పు చేయాలని.ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు) కొవ్వూరు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి నియోజకవర్గ శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కి వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యాంబ మాట్లాడుతూ అంగన్వాడీలకు ప్రభుత్వం అదనపు పనులు అప్ప చెప్పరాదని వేసవి సెలవులు ఇవ్వాలని.ఎన్నో పోరాటాల ద్వారా జీవోను సాధించుకున్నామని అలాంటిది ఇప్పుడు ఉన్నటువంటి అధికారులు సెన్సెస్ డ్యూటీలు చేయాలని అంగన్వాడీలను ఒత్తిడి చేయడం దారుణమని అన్నారు. అంగన్వాడీలకు అదనపు పనులు అప్పజెప్పరాదని కోరారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తివుతున్న కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మేము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా వేతనం పెంచుతామన్న హామీని అమలు చేయడం లేదన్నారు



ఇప్పటికైనా కనీస వేతనం అమలు చేయాలని జీతం పెంచాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యలపై కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షులు సిహెచ్. విజయకుమారి, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఏ.సి.హెచ్.బ్రహ్మమ్మ ఎన్.శాంతకుమారి, ఎన్.సుజాత,టి.భాస్కరం,ఎన్.శ్రీదేవి పి.సుశీలవి.వసంత ఆర్.చైతన్య వి.శ్రీదేవి నాయకత్వం ఆధ్వర్యంలో ప్రాజెక్టులోని మూడు మండలాల అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# విజ్ఞాన్ విద్యాలయంలో అద్భుతంగా 31వ వార్షికోత్సవ వేడుకలు

### ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల కృషికి ప్రశంసల వెల్లువ - సి.ఐ పులి రమేష్ ప్రశంసలు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలోని విజ్ఞాన్ విద్యాలయం మరోసారి తన ప్రతిభను చాటుకుంది పాఠశాల 31వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా అత్యంత వైభవంగా నిర్వహించబడగా ఈ వేడుకలు గ్రామ ప్రజలకు ఒక సాంస్కృతిక పండుగలా నిలిచాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక సి.ఐ పులి రమేష్ పాఠశాల అభివృద్ధిని విద్యార్థుల ప్రతిభను ముఖ్యంగా ఉపాధ్యాయుల అంకితభావాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సమర్థ నాయకత్వంలో ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషి ప్రశంసనీయం అని ఆయన అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పాటలు నాటికలు సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి ప్రతి ప్రదర్శనలో కనిపించిన శ్రమ క్రమశిక్షణ మార్గదర్శకత్వం పాఠశాల స్థాయిని ప్రతిబింబించాయి ముఖ్యంగా డ్యాన్స్ మాస్టర్ నవీన్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు అందించిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ విద్యతో పాటు సాంస్కృతిక రంగంలోనూ ముందుకు నడిపిస్తున్న తీరు ఆదర్శప్రాయంగా నిలుస్తోంది గ్రామ ప్రజలు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పాఠశాల నిర్వహణను ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు ముఖ్య అతిథి పులి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని అలాంటి అవకాశాలను అందిస్తున్న పాఠశాలలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర









పోషిస్తున్నాయని తెలిపారు బాల్యం ఎంతో విలువైన దశ అని ముఖ్యంగా వేసవి సెలవుల్లో మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి ఆటలు పాటలుచిత్రలేఖనం వంటి సృజనాత్మక కార్యకలాపాల్లో పాల్గొనాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేశారు నడిపెల్లి రాధ ప్రభాకర్ రావు గీతా సుధీర్ రావు షెహనాజ్ రాణి శ్వేత ఆసిఫా తదితరులు తమ సేవలను అందించారు మొత్తంగా విజ్ఞాన్ విద్యాలయం వార్షికోత్సవం విద్యా ప్రమాణాలు సాంస్కృతిక విలువలు ఉపాధ్యాయుల అంకితభావానికి ప్రతిబింబంగా నిలిచి గ్రామంలో విద్యా అభివృద్ధికి ఒక ఆదర్శ వేదికగా నిలిచిందని హాజరైన వారు అభిప్రాయపడ్డారు

# యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

నీలగిరి వార్త హైద్రాబాద్

రేవంత్ సర్కార్ అమల్లోకి తెచ్చిన యూరియా యాప్ ను రైతు ప్రయోజనాల దృష్ట్యా తక్షణమే రద్దు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసినట్లు తెలిపారు. చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరో నలుగురు రైతులు దాఖలు చేసిన పిల్ పై హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్ తో కూడిన ధర్మాసనం గురువారం విచారం చేపట్టింది. ఈ మేరకు 2 వారాల్లో సమగ్ర కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీజే తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టులో పిటిషనర్స్ తరఫున పాశం రవీందర్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రైతులకు యూరియా యాప్ ద్వారా రైతులు యూరియా సప్లయి చేయడాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 70 లక్షల మంది రైతులు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు.రైతుల్లో అధిక శాతం మంది నిరక్షరాస్యులు. వీరిలో చాలా మంది దగ్గర స్మార్ట్ ఫోన్స్ లేవు. కొద్ది మంది వద్ద స్మార్ట్ ఫోన్ ఉన్నా యూరియా యాప్ డౌన్ లోడ్ చేసుకొని ఫోన్లో యాప్ ద్వారా బుక్ చేసుకొనే పరిజ్ఞానం లేదు. దీనివల్ల రైతులంతా వ్యవసాయ అధికారులపై, ప్రయివేట్ నెట్ సెంటర్లపై ఆధారపడాల్సిన దుస్థితి ఉన్నది.యూరియా యాప్ ద్వారా యూరియా బస్తాలు బుక్ చేయించుకోవాలంటే ఇతర సంస్థలపై రైతులు ఆధారపడి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తున్నది. అంతేగాకుండా రైతులంతా వారి వ్యవసాయ పనులను వదిలిపెట్టి యూరియా బస్తాల కోసం క్యూ లైన్లలో నిలుచోవాల్సిన దుస్థితి నెలకొంది. యూరియా కోసం రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.ఎకరానికి కనీసం ఒక బస్తా ఒకేసారి వేయాల్సిన అవసరముంది. 10 ఎకరాలు ఉన్న రైతుకు యాప్ ద్వారా బుక్ అయినట్లయితే 7 బస్తాలు మాత్రమే ఇస్తున్నారు. దీనివల్ల మిగతా 3 ఎకరాలకు బస్తాలు దొరకడం లేదు.15 రోజుల తరువాత మిగతా బస్తాల కోసం యూరియా యాప్ ద్వారా బస్తాల కోసం బుక్ చేసుకున్నా ఒక బస్తా కూడా ఇవ్వడం



లేదు. రెండో విడతగా కూడా యూరియా వేయాల్సిన అవసరం ఉన్నది. 15 రోజుల కాలవ్యవధి తర్వాత కూడా 5 -6 బస్తాలు కూడా దొరకని దుస్థితి ఉన్నది. ఈ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవడానికి కౌలు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సెకన్లలో స్టాక్ మాయమవుతున్నది. అంతేగాకుండా కౌలు రైతులకు ఓటీపి చేప్పే లోపే స్టాక్ యమవుతున్నది. కౌలు రైతులు యూరియా బస్తాలు పొందాలంటే రైతుల పాసు పుస్తకాలు సమర్పించాల్సి ఉంటుంది.అసైన్ ల్యాండ్ ఉన్న రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చిన్న, సన్నకారు రైతులంతా యూరియా యాప్ ను ఎత్తి వేయాల్సిందిగా ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈ యాప్ ఇలాగే కొనసాగినట్టయితే రైతులు బ్లాక్ మార్కెట్స్ బాట పట్టాల్సిన రోజులు ఇలాగే కొనసాగుతాయి.రైతులు యూరియాను సక్రమంగా వేయకపోయినట్టయితే పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోతుంది.రైతులు తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తుందని చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట అంగోతు హాతీరాం నాయక్, మట్టపల్లి సైదులు, వేణుగోపాల్ రావు, పులి జగదీష్, హమీద్ షేక్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్య వైశ్యులలో..వెలుగు క్రాంతి

**వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయం..**

**రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం కోశాధికారి ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ హర్షం..**

నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్



ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం కోశాధికారి ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ?మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాసవి మాత జయంతిని ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు ఆ దిశగా అధికారిక జీవో జారీ చేయడం ఆనందదాయకమన్నారు. ఆర్యవైశ్యుల చిరకాల వాంఛ దశాబ్దాలుగా ఆర్యవైశ్యులు కోరుతున్న విన్నపాన్ని మన్నించి, అమ్మవారి జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా గుర్తించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యుల్లో సంతోషం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ?ప్రభుత్వానికి కృతజ్ఞతలు ఆర్యవైశ్యుల మనోభావాలను గౌరవించిన ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి రాష్ట్ర ఆర్యవైశ్యుల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ?ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో అమ్మవారి జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో మరింత వైభవంగా జరుగుతాయని ఆయన శాభావం వ్యక్తం చేశారు.. ప్రభుత్వం ప్రకటించని పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్.**

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :

ఆర్టీసీ కార్మికుల రెండో రోజు సమ్మెలో భాగంగా నేడు జీడిమెట్ల డిపో ఎదురుగా జరిగిన ఆర్టీసీ కార్మికుల ఆందోళనకు సిపిఐ మరియు ఏఐటీయుసీ నాయకులు మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వంలో విలీనం చేస్తామని, పెండింగ్లో ఉన్న రెండు పీఆర్సీలను ఇస్తామని, యూనియన్ లను పునరుద్ధరిస్తామని తదితర 32 హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ వాటి అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని, గత సంవత్సర కాలంగా ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి విన్నవిస్తుంటే పట్టించుకోకపోవడం వల్లే నేడు ఆర్టీసీ కార్మికులు అనివార్యంగా సమ్మెళకు వెళ్లాల్సి వచ్చిందని దీన్ని విచ్చిన్నం చేయడానికి ప్రభుత్వము అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ కార్మికులు కష్టనష్టాలను ఓర్చుకొని సమ్మెను విజయవంతం చేస్తున్నారని ఈ సమ్మె ఒక చారిత్రాత్మకంగా మిగిలిపోయేలా కావాలని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దాన్ని కార్మికులపై నెట్టడం అన్యాయమని దాని బాధ్యత ప్రభుత్వం పైనే ఉంది కాబట్టి వెంటనే చర్చలకు పిలిచి కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు ఏఐటియుసి ఇతర అనుబంధ సంఘాలన్నీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వారి ఉద్యమాలలో కూడా రానున్న రోజుల్లో స్వయంగా పాల్గొంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు,మండల సహాయ కార్యదర్శి హరినాథ్ మాట్లాడుతూ సమ్మె కార్మికులకు కొత్త కాదని ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినప్పటికీ సమ్మె లో అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేస్తున్నారని, సమ్మెను విజయవంతం చేసుకునే బాధ్యత కార్మిక





లోకానికి ఉందని వారికి పూర్తిగా సిపిఐ మరియు ఏఐటీయూసీ సహకరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, జేఏసీ నాయకులు రాజు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి డానియల్ నాయకులు గోవర్ధన్ గీత ఖయ్యూం రాజేష్ నారాయణ నాతో పాటు వందలాది మంది ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# చట్టసభలలో మహిళల ప్రాధాన్యత పెరగాలి

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :



భారత చట్టసభల్లో మహిళలకు చట్టసభలలో ప్రాతినిథ్యం వహించడానికి ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ దశాబ్దాలుగా వినిపిస్తూనే ఉంది గత 75 ఏళ్ల గణతంత్రంలో చట్టసభలలో మహిళలకు ప్రాతినిథ్యం దాదాపుగా 15% కంటే తక్కువగానే ఉంది దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం నారీశక్తి వందన్ అదినీయం ద్వారా చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ లభించాలని దృఢ సంకల్పంతో లోకసభలో మహిళా బిల్లులను ప్రవేశ పెట్టడం జరిగింది ప్రస్తుతం ఉన్న లోకసభ 543 స్థానాలలో ఈ 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే దాదాపు 181 స్థానాలు మహిళలకు దక్కుతాయి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా రాజ్యాంగంలోని 131 వ రాజ్యాంగ సవరణ చేయడం ద్వారా లోకసభ స్థానాలను 543 నుండి దాదాపు 850 కు పైగా పెంచాలని ప్రతిపాదనతో కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం రాజ్యాంగ సవరణకు పోనుకుంటే కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు మహిళా ప్రాధాన్యత మాకు వద్దనే విధంగా దేశం మహిళలను కించపరుస్తూ బిల్లును వ్యతిరేకించడం ద్వారా దేశ మహిళల ఆశలు అడియాసలుగానే మిగిలిపోయాయి కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ప్రస్తుతమున్న పురుష ప్రతినిధుల సంఖ్యను తగ్గించకుండా అదనపు స్థానాలు కల్పించడం ద్వారా మహిళలను చట్టసభలలో ప్రాతినిత్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రధాని మోడీ ఈ మహిళా బిల్లును ఒక చట్టంగా కాకుండా మహిళా నేతృత్వంలోని అభివృద్ధికి బలమైన పునాదిగా ఉంటుందని లోకసభలో అభివర్ణించినప్పటికీ కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు అర్థసత్యాలను చూపిస్తూ బిజెపికి క్రెడిట్ ఎక్కడ వస్తుందని ఉద్దేశంతో బిల్లును వీగిపోయేటట్టు చేశారని దీనిని దేశంలోని మహిళ ప్రతినిధులు ముఖ్యంగా మహిళలు అందరూ అర్థం చేసుకున్నారని చట్టసభలలో బడుగు బలహీన వర్గాల మహిళలకు తగిన ప్రాధాన్యం లభించాలంటే బలమైన రాజకీయ ఉద్యమాలు తప్పనిసరని అలాంటి ఉద్యమాలలో మహిళలు చురుకుగా పాల్గొని వారి హక్కుల తో పాటు చట్టసభలలో ప్రాతినిథ్యం కల్పించుకోవడానికి ప్రతి మహిళ ముందుకు రావాలని ఆయన కోరారు.

# వీధి వ్యాపారుల పోట్టకొట్టకండి

**జోనల్ కమిషనర్ కి సిపిఐ వినతి.**

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :

99 రోజుల్లో పాలనలో భాగంగా రోడ్డుపైన ఫుట్పాత్ల పైన వ్యాపారం చేసుకుంటున్నటువంటి వీధి వ్యాపారులను తొలగించడం వల్ల వాళ్లు ఉపాధి కోల్పోయి వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి అలాంటి ఆలోచనలను విరమించుకొని వాళ్లకు భరోసా ఇవ్వాలని కోరుతూ నేడు కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ తో మాట్లాడుతూ రంగారెడ్డి నగర్ గాంధీనగర్ లలో రోడ్డుకు 10 ఫీట్లకు దూరంలో గత 30 సంవత్సరాల నుంచి ప్రభుత్వం చే గుర్తింపు పొందినటువంటి వీధి వ్యాపారి కార్డును కలిగి వారు తమ జీవితాలను వెళ్ళదీసుకుంటున్నారని వాళ్లపైనే వారి కుటుంబాలు, వాళ్ళ పిల్లల చదువులు అన్ని ఆధారపడి ఉన్నాయి కాబట్టి వారిని తొలగించద్దని కోరడం జరిగింది. వీరి వ్యాపారం వల్ల ప్రజలకు గాని ట్రాఫిక్ గాని ఇలాంటి ఇబ్బంది లేదు కాబట్టి మానవతా దృక్పథంతో వీళ్లను తొలగించవద్దని అనివార్య పరిస్థితులు ఏర్పడితే వారికి ప్రత్యామ్నాయం చూపించాకే తొలగించాలని కోరారు. జోనల్ కమిషనర్ పింకీస్ గారు మాట్లాడుతూ వీధి వ్యాపారాలు తొలగించడం తమ ఉద్దేశం కాదని రేపు అక్కడ పర్యటన చేసి తొలగించేలా వద్దా అని నిర్ణయిస్తామని సిపిఐ మరియు వీధి వ్యాపారులకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు వీధి వ్యాపారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు జావిద్, యాదగిరి వీధి వ్యాపారులు చాంద్, ఖాన్, మహేష్, శ్రీపతి, జుబేర్,ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



# అక్రమార్కులనిర్మాణ భవనాలు సీజ్..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

గురువారం రోజు 44 సర్వే నెంబర్ మక్త మహబూబ్ పేట్ లో పర్మిషన్ లేకుండా ఏడు ఫ్లోర్ బిల్డింగ్ లు కడుతున్న వారిపై హైకోర్టు ఆర్డర్ మేరకు సీజింగ్ తొలగించి కట్టిన రెండు బిల్లింగ్ లను మళ్లీ సీజ్ చేసిన సి ఎం సి అధికారులను అభినందిస్తున్నాం అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తౌటి రెడ్డి. సంతోష్ రెడ్డి తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం వారు ఇంకా 20 బిల్డింగులు కన్స్ట్రక్షన్ లో ఉన్నందున పర్మిషన్ లేకుండా కట్టే బిల్లింగ్ లను తక్షణమే సీజ్ చేయాలని వారిని కోరుతూ హైకోర్టు 44 సర్వే నెంబర్లు పై ట్రిబ్యునల్ బెంచ్ ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని 2016 లో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఏడు ఫ్లోర్లు ఆరు ఫ్లోర్లు 100 గజాల్లో ఏడు ఫ్లోర్లు కూడా నిర్మిస్తూ నాణ్యత లేని బిల్డింగులు కడుతూ తక్కువ ధరకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి కన్స్ట్రక్షన్ లో ఉన్న మిగతా బిల్డింగులు కూడా సీజ్ చేయవలసిందిగా తౌటి రెడ్డి సంతోష్ రెడ్డి కోరారు.







# ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ను నిలదీస్తాం.. బిజెపినేత నీరటి చంద్రమోహన్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపి నగర్ చెందిన సీనియర్ బిజెపి రాష్ట్ర నాయకులు చంద్ర మోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నరేంద్ర మోడీని ఉగ్రవాదిగా పోలుస్తూ మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ పార్టీ కి ఈ దేశంలో పుట్టగతులు లేవు. ఈరోజు రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకుడు అనేవాడు ఉన్నాడా. వాళ్లేం మాట్లాడతారో వాళ్ళకే తెలుస్తలేదు దేశంలో కాదు, తెలంగాణ కూడ ప్రజలను అన్యాయం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. 6 గ్యారెంటీ ల పేరుతో కాలయాపన తప్ప ప్రజలకు ఏ గ్యారెంటీ లు నెరవేర్చలేరు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియచెప్పాలంటూ బిజెపి రాష్ట్ర నాయకులు నేరేటి చంద్రమోహన్ మీడియా తరపున ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా చేసుకుంటు పోతుంటే దేశంలో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలు లేవు. కాంగ్రెస్ పార్టీని పేదవాడు తెలంగాణ రాష్ట్రం వచ్చాక హామీలు ఎదురు చూస్తున్నాడే గాని లబ్ది పొందడం లేదు. తెలంగాణ విషయానికొస్తే కాంగ్రెస్ పార్టీ అధికారబలంతో ప్రజలను పక్క తోవపట్టిస్తున్నారు కానీ ఆరు గ్యారంటీల హామీ ఇచ్చి 999 రోజులు కూడా దాటింది. కాంగ్రెస్ పార్టీకి హామీలు ఇవ్వడం తప్ప నెరవేర్చే స్థోమత లేదు. వచ్చే ఎన్నికల్లో ఏ ముఖంతో ఓట్లు అడగడానికి వస్తారు. ఈరోజు 420 హామీలే, 66 పథకాల తోనే పబ్బం గడుపుతున్నారు గాని ఏమీ చేయలేదు తెలంగాణ ప్రజలు,నిరుద్యోగ యువత చదువుకొని ఎప్పుడు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు, పదేపదే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తున్న అని ప్రతి ఒక్క సభలో చెపుతున్నారు కానీ యువతకు ఏమి న్యాయం చేశారని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు నేరేటి చంద్రమోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కొత్త రాజకీయ పార్టీ పోస్టర్ ఆవిష్కరణ

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈనెల 25న రాజకీయ పార్టీ నామకరణం చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర జాగృతి రాష్ట్ర నాయకులు యచ్చ శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం దేవరకొండ ఐబి లో విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 25న మేడ్చల్ జిల్లా అద్వయ కన్వెన్షన్ లో పార్టీ నూతన పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. గత రెండు రోజులుగా దేవరకొండ ఆర్టీసీ కార్మికులు చేపడుతున్న సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఆర్టీసీ కార్మికులతో మాట్లాడి వారి న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ అధ్యక్షులు లకుమారపు మల్లయ్య, డాక్టర్ మన అశోక్ యాదవ్, డాక్టర్ లింగం, కర్ణ కంటి రజనీకాంత్, మణి గోపాల్, సఫావట్ నిరంజన్,




# సికింద్రాబాద్ డివిజన్ నూతన సీనియర్ డివిజనల్ మేనేజర్ కు ఘన సన్మానం

దేవరకొండ

సికింద్రాబాద్ డివిజన్ కు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రభాత్ కుమార్ సాహూ కు భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ సంఘ్ ఆహ్వానం పలికింది. ఈ సందర్భంగా సికింద్రాబాద్ డివిజన్ లోని వివిధ బ్రాంచ్ ల నుండి వచ్చిన నాయకులు మరియు జోనల్ ఆల్ ఇండియా నాయకులు నూతనంగా విచ్చేసిన సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రభాత్ కుమార్ సాహు కు కలిసి ఆహ్వానిస్తూ శాలువతో మరియు భగవద్గీత పుస్తకాన్ని అందించి సత్కరించడం జరిగింది. ఇందులో దాదాపు 40 పై చిలుకు నాయకులు పాల్గొనడం జరిగింది.

భారతీయ మజ్దూర్ సంఘ్ ( బి ఎం ఎస్)

సికింద్రాబాద్ డివిజన్ సమావేశం

భారతీయ మజ్దూర్ సంఘ్ ( బిఎంఎస్) అధ్యక్షులు శ్రీ మల్లేశంజీ గారి మార్గదర్శనంలో మరియు తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి శ్రీ రామ్మోహన్జీ ఆధ్వర్యంలో బ్లియాస్ సికింద్రాబాద్ డివిజన్ కార్యవర్గ సమావేశం బి యం ఎస్ కార్యాలయంలో జరిగింది. బ్లియాస్ ఆల్ ఇండియా నాయకులు జగదీష్ కుమార్, ఫణీంద్ర కుమార్, సత్యనారాయణ రెడ్డి తో పాటు సౌత్ సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి బాలస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, కోశాధికారి ఉపేందర్ ,మరియు డివిజన్ అధ్యక్షులు కాయితి బుచ్చిరెడ్డి ప్రధాన కార్యదర్శి కదిరి లక్ష్మారెడ్డి (కామారెడ్డి) కోశాధికారి పి లక్ష్మణ్ వివిధ డివిజన్ నాయకులు బ్రాంచ్



నాయకులు పాల్గొని తమ సందేశాలను వినిపించారు. బ్లియాస్ తరపున కాయితి బుచ్చిరెడ్డి ఆల్ ఇండియా బి యం ఎస్ అధ్యక్షులు శ్రీ మల్లేశం గారికి తమ ఏజెంట్ల కొరకు ఈఎస్ఐ, ఈసీఎఫ్ తదితర సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం మరియు జీవిత బీమా సంస్థలపై ఒత్తిడి తీసుకువచ్చి మా ఏజెంట్లకు అందించాలని కోరారు..

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నీలగిరి వార్త, సూర్యాపేట:

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డు త్వరలో అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం తన చాంబర్ లో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం లోగా దరఖాస్తు చేయని పాత్రికేయులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, వజ్జే వీరయ్య, షేక్ సైదా, కోల నాగేశ్వరరావు, ఎండి.ఖలీల్ అహ్మద్, డాక్టర్ బంటు కృష్ణ, రెబ్బ విజయకుమార్, శంకరమంచి రవీందర్ శర్మ, బత్తుల మల్లికార్జున్, బుక్క ఉపేందర్ లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువ సమర్పించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దర్శనం మల్లేశం, జిల్లా పౌర సంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు ఉన్నారు.




# న్యాయం ఉన్న చోటనే సమాజం సురక్షితంగా ఉంటుంది

## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు నారపరాజు శ్రీనివాసరావు.

నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ అత్యంత వేడుకగా గురువారం హుజూర్‌నగర్ కోర్టు ప్రాంగణంలో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రతినిధులతో ఎన్నికల అధికారులు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నారపరాజు శ్రీనివాసరావు,కార్యవర్గ సభ్యులు అధికారికంగా తమ బాధ్యతలను గురువారం స్వీకరించారు.నూతన కార్యవర్గానికి బార్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి,నూతన కమిటీ ప్రతినిధులకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారపరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయం ఉన్న చోటనే సమాజం సురక్షితంగా ఉంటుందని, న్యాయాన్ని కాపాడే న్యాయవాదుల సంఘం ఐకమత్యంతో,సేవా దృక్పథంతో ముందడుగు వేసినప్పుడే బార్ అసోసియేషన్‌కు అసలైన నూతన దశ,దిశ ఏర్పడుతుందని అన్నారు.తనపై నమ్మకంతో గెలిపించిన న్యాయవాద మిత్రులకు శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బార్ అసోసియేషన్ అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని అన్నారు.ముఖ్యంగా న్యాయవాదుల హక్కుల పరిరక్షణ,సంక్షేమం,కోర్టు ప్రాంగణంలో మౌలిక వసతులు కల్పిస్తామని,జూనియర్ న్యాయవాదులకు




తోడ్పాటు అందిస్తామని తెలిపారు. బార్,బెంచ్ మధ్య సామరస్య పూర్వక సంబంధాలను కొనసాగిస్తూ కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందేలా దృష్టి సారించనున్నట్లు నారపరాజు శ్రీనివాసరావు తెలిపారు. సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ నిబద్ధత,అనుభవం గల నారపరాజు శ్రీనివాసరావు నేతృత్వంలో బార్ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేస్తారని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.పాత కమిటీ సభ్యుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్,జూనియర్ న్యాయవాదులు,కోర్టు సిబ్బంది,స్థానిక ప్రముఖులు, ఆత్మీయులు,స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపి,నూతన బార్ అసోసియేషన్ అధ్యక్ష్య,ఉపాధ్యక్ష్య,ప్రధాన కార్యదర్శి, కోశాధికారి,తదితర కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు.

# సంతోషిమాత బస్తీ హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

## కరపత్రాలను పంపిణీ చేసిన మహిళలు

భారతీయ హిందూ సంస్కృతి సనాతన ధర్మాన్ని ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంతోషిమాత బస్తీ కాలనీ మహిళలు అన్నారు. ఈనెల 25న శనివారం దేవరకొండ పట్టణంలోని గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సాయంత్రం 6 గంటలకు జరప తలపెట్టిన హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ గురువారం కాలనీలోని ఇంటింటికి కరపత్రాలను అందించి ఆహ్వానిస్తూ విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా జగద్గురు శ్రీశ్రీశ్రీ కాత్రేంద్ర గురుస్వాములు, గుండ్ల శారద ,బేతి కృష్ణయ్యలు హాజరవుతున్నట్లు తెలిపారు. హిందూ బంధువులు మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు నీలావతి, లావణ్య, వసంత, లక్ష్మీ శిరీష, అంజమ్మ, కళ్యాణి ,రూప, జయమ్మ, స్వరాజ్యలక్ష్మి జింకల లక్ష్మి, దొడ్ల లక్ష్మి ,పుష్పలత, ఉమాదేవి, అర్చకులు సాయికుమార్ తదితరు



# బీసీల పట్ల కేంద్రానిది సవతి తల్లి ప్రేమ

## బీసీ నేత ధనుంజయ నాయుడు ధ్వజం

నీలగిరి వార్త, సూర్యాపేట

జనగణనలో బీసీ ప్రస్తావన చేయకుండా కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరుస్తుందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ ముఖ్య నాయకులైన బూర వెంకటేశ్వర్లు ఎండి గౌస్ పాషా పెంద్ర కృష్ణ ఐతరాజు లింగయ్యలతో కలిసి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయం బొమ్మగాని ధర్మభిక్షం భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ.... బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రధానమంత్రిని అని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ నిజానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, నరేంద్ర మోడీకి బీసీల పట్ల ప్రేమ లేదని బిజెపి కూడా అగ్రవర్ణాల పార్టీగా ముద్ర పడిపోయిందని అందువల్లనే జనగణ లో కులగణన చేయకుండా అడ్డుకుంటున్నారని అందుకని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నామని ఆయన తెలియజేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీని మరియు ప్రభుత్వాన్ని నడిపించేది ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ అనేది జగద్విదితమని ఆయన అగ్రకుల మను భావజాలంతో ఏం చెప్పినా నరేంద్ర మోడీ అదే చేస్తారని భారతదేశాన్ని ముక్కలు చేయడమే ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానమని అన్నారు. గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీలను ఓట్లు వేసే మిషన్లుగా మాత్రమే చూస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో కేంద్రంలో రాష్ట్రాల్లో ఉన్న పార్టీలు బీసీలను మోసం చేసి 42% రిజర్వేషన్లు ఇస్తామని



చెప్పి కేవలం 21 శాతానికే పరిమితం చేసినారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో 56% సీట్లను మున్సిపాలిటీలో 61% బీసీలు గెలుపొందారని ఇది హర్షించదగ్గ పరిణామం అని ఆయన అన్నారు త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జన గణనలో కుల గణన అంశాన్ని చేర్చి జనాభా దామాషా ప్రకారం చట్టసభలోను విద్యా ఉపాధి ఉద్యోగ రంగాల్లోనూ బడ్జెట్లోనూ రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాలేశ్వరం ప్రాజెక్ట్ కేసులో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కు చెంపపెట్టు

దేవరకొండ నీలగిరి వార్త



కాలేశ్వరం ప్రాజెక్టు హైకోర్టు తీర్పు పై నివేదిక లో కెసిఆర్, హరీష్ రావులపై చర్యలు తీసుకోవద్దు అని తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు అని దేవరకొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి అన్నారు. గురువారం దేవరకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తీసుకున్న అనేక నిర్ణయాలు పై కోర్టులు మొట్టికాయలు వేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని అన్నారు. నేడు కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల రైతులు సైతం హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాల పట్ల (ప్రభుత్వం )పై విరుచుకుపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్ల అనేక వాగ్దానాలు సైతం అటకెక్కినాయని తెలిపారు .లక్ష కోట్లతో ప్రాజెక్టు నిర్మించారని చెప్పడం సిగ్గుచేటని కేవలం 93 వేల కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రాజెక్టు లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. రెండు పిల్లర్లకు క్రాక్ లు వచ్చి డ్యామేజ్ అయితే 100 నుంచి 200 కోట్లు పెట్టి రిపేరు చేయించకుండా యాసంగిలో సైతం రైతులకు నీళ్లు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం నైతికంగా చచ్చిపోయినట్లే అని తెలిపారు. రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేయడం ఆ ప్రభుత్వానికి మంచిది కాదని సూచించారు. కోర్టు తీర్పులను గౌరవిస్తున్నామని ముందు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులను అనవసరంగా అవమానించే పనులను మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ తెచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్మించి జాతిపితగా కీర్తించబడుతున్న కెసిఆర్ అహోరాత్రులు కష్టపడి ప్రాజెక్టులు నిర్మిస్తే వాటిని మనుగడలోకి తీసుకురాకుండా కేవలం రాజకీయ ఉద్దేశంతోటే చూస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ వద్ద నేర్చుకోవాలి తప్ప కెసిఆర్ కు సలహాలు ఇచ్చే అంత పరిజ్ఞానం రేవంత్ రెడ్డికి లేదని తెలిపారు. సంవత్సరాలుగా కాలయాపన చేసి తెలంగాణ అభివృద్ధిని వెనుకకు తీసుకెళ్లిన పరిస్థితి తీసుకొచ్చారని ఇదేవిధంగా కొనసాగితే పది నుంచి 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి దాపురిస్తుందని తెలిపారు. ఇంకా తమ పార్టీపై నాయకులపై అవాకులు చివాకులు కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీ కి మంచిది కాదని పార్టీ జరిగే నష్టం వారికే అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల రాజు, జానీ బాబా, కౌన్సిలర్ పొట్ట మురళి, ముత్యాల రవి ,గుండాల వెంకట్, ఉదయ్, హరికృష్ణ ,సైదులు ,అంజి, వినయ్,

# విద్యార్థులు చదువుతోపాటు ఆట పాటలలో రానించాలి

మద్దిరాల నీలగిరి వార్త ఏప్రిల్ 24

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో నీ మద్దిరాల గ్రామానికి చెందిన కొమ్ము సరిత సంజీవ ల కుమార్తె భవ్య శ్రీ అవుట్స్టాండింగ్ పర్ఫామెన్స్ అగ్రికల్చర్ కాలేజీ(ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ హనుమకొండ) లో చదువుతూ చదువులో మంచి ఉత్తీర్ణత సాధిస్తూ ఆటపాటలలో తనదైన ప్రతిభను కనబరుస్తున్నది మరియు 2025 వ సంవత్సరం జూలై16 నుండి 20వ తేదీ వరకు బల్బీర్ సింగ్ జునేజ ఇండోర్ స్టేడియం రాయపూర్ చత్తీస్గడ్ రాష్ట్రాలలో నిర్వహించిన సీనియర్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాల వరంగల్ నుండి పాల్గొన్న భవ్య శ్రీ 45 కిక్ లైటు భాగంలో పథకాలు సాధించిన ఆమె హనుమకొండ కిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సిరిగిరి తిరుపతి మరియు కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు సెక్రటరీ యం మహిపాల్ కోశాధికారి శ్రీనివాసులు చే అభినందనలు అందుకున్నది ముందు ముందు చదువులో రాణిస్తూనే ఇలాంటి పథకాలు ఎన్నో అందుకోవాలని అటు కాలేజీ యాజమాన్యం ఇటు తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుచున్నారు.





# కాసరాజు పల్లి లో చలివేంద్రం ఏర్పాటు

## గ్రామ ప్రజల దాహార్తి తీర్చడమే తన ముఖ్య ఉద్దేశం

## సర్పంచ్ రామావత్ బాబు రామ్ నాయక్

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

చందంపేట మండలం కాచరాజుపల్లి గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని సర్పంచ్ రామావత్ బాబు రామ్ నాయక్ ఏర్పాటు చేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం ఉపాధి హామీ కూలీలకు వెళ్లే ప్రజల కోసం గ్రామ ప్రజల కోసం గ్రామ సెంటర్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు వేసవి దృష్ట అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేతల హనుమంతు , వార్డు సభ్యులు వాంకునావత్ బాలు, కోడావత్ వసంత, రాంజీ, నేతాల రామాంజనేయులు, బొమ్మ స్వప్న గంగిరాజు, వాంకునావత్ చిరంజీవి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# కలకోవ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులకు సమావేశం, విద్యార్థుల వీడ్కోలు సమావేశం

## సమాజంలో చదువే ఆస్తి .

## సర్పంచ్ మండవ వెంకటాద్రి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 23

మునగాల:నేటిసమాజంలో వెలకట్టలేని ఆస్తి విద్య మాత్రమేనని అలాంటి విలువైన విద్యను మనపిల్లలకు అందించేందుకు ప్రతివిద్యార్థి తల్లిదండ్రులు కృషి చేయాలని అప్పుడే సమసమాజ నిర్మాణం జరిగి కుల మత వర్గ తారతమ్యాలు ఎక్కువ తక్కువ అనే బేదాభిప్రాయాలు తొలగిపోయి మన పల్లెలు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని స్థానిక సర్పంచ్ మండవ వెంకటాద్రి అన్నారు, గురువారం మండల పరిధిలోని కలకోవ గ్రామ ప్రాథమికపాఠశాల నందు నిర్వహించిన తల్లిదండ్రుల మీటింగు, మరియు విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిది :గాపాల్గొన్నారు, ఈసందర్భంగా పాఠశాల నందు నిర్వహించిన పరీక్షల్లో మరియు ఆటల్లో, పాటల్లో,వివిధ కార్యక్రమాలలో ప్రతిభ ఘనపరిచిన,విద్యార్థిని విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు ప్రధానం చేశారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో వారుమాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి ప్రతిభ మాత్రమే కొలమానం అని విద్యార్థిని విద్యార్థులు,ఆటల్లో పాటల్లో,సాంస్కృతిక కార్యక్రమాల్లో చదువుల్లో అన్ని రంగాలలో ముందుండాలన్నారు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వీలైనంతవరకుతమ యొక్క పిల్లలకు సామాజిక మాధ్యమాలు, టీవీలు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని తమయొక్క చదువుల్లో సమాచారాన్ని విజ్ఞానాన్ని పెంచుకు నేందుకుకు మాత్రమే సెల్ ఫోన్ ని వినియోగించాలని అదేవిధంగా, పిల్లలపై ఒత్తిడి లేని చదువుని అందించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు, ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్ ముదిగొండ లలిత, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా కృషి చేస్తాం.

## జిల్లా అక్రిడేషన్ కమిటి, టియుడబ్ల్యు జె ఐజెయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలసాని శ్రీనివాసరావు.

నీలగిరి వార్త, సూర్యాపేట

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని అందుకు టియుడబ్ల్యుజె ఐజెయు నాయకత్వం పూర్తి బాధ్యత వహిస్తుందని జిల్లా అక్రిడేషన్ కమిటి, టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అక్రిడేషన్ కమిటి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో టియుడబ్ల్యు జె ఐజెయు నాయకత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా చూస్తామని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ, టియుడబ్ల్యుజె ఐజెయు నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా టీయూడబ్ల్యూజే ఐజేయు తరఫున ఎక్కువ మంది సభ్యులు ఉండేలా అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి, సమాచార శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోల నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణ బంటు, శంకరమంచి రవీందర్ శర్మ,ఎండి.ఖలీల్ అహ్మద్, రెబ్బ విజయకుమార్, బత్తుల మల్లికార్జున్, షేక్ సైదా, బుక్క ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# చదివే సమాజాన్ని మార్చగలదు. ఎంఈఓ వెంకటేశ్వర్లు

## ఆకలితీర్చే హాస్టల్లోనే విద్యార్థి భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ నీలమ్మ

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:, ఏప్రిల్ 23

మునగాల:చదివే ప్రతి వ్యక్తి జీవితాన్ని సమాజాన్ని మార్చగలదుఅని మండల విద్యాశాఖ అధికారి పిడతల వెంకటేశ్వర్లు అన్నారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు తెలంగాణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా హాస్టల్ విద్యార్థినీల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మరియు వసతి గృహాల్లో విద్యార్థినివిద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ తో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తూ ఉచితంగా విద్యావసతిని అందిస్తుందని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు, వసతిగృహ సంక్షేమ అధికారి నీలమ్మ మాట్లాడుతూ, ఆకలితీర్చే హాస్టల్ గదుల్లోనే విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దు కుంటుందని ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు కావలసిన పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ ఉచితంగా నోటు పుస్తకాలు బట్టలు పంపిణీ చేస్తూ పాలు పండ్లు గుడ్లు, శాఖాహార మాంసాహార భోజనాన్ని సమతుల్యంగా విద్యార్థులకు అందిస్తూ అన్ని రకాల వసతులతో హాస్టల్లో సకల సౌకర్యాలతో విద్యార్థినీ విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ, పేద మధ్యతరగతి వెనకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల్ని ప్రోత్సహిస్తుందని కావున పేద విద్యార్థులు సంక్షేమ హాస్టల్లని సద్వినియోగం చేసుకుంటూ బాగాచదువుకొని తమ పాఠశాలకు తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు, అనంతరం విద్యార్థినిల తల్లిదండ్రులతో కలిసి హాస్టల్ నందు సామూహిక భోజనాల కార్యక్రమం నిర్వహించారు, ఈకార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు హాస్టల్ విద్యార్థినిలు వారితల్లిదండ్రులు పాల్గొన్నారు.





# నిజాంనగర్ ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో వీడుకోలు సమావేశం

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

డిండి దేవరకొండ నీలగిరి వార్త

నిజాం నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో టీజీ గురుకుల సెట్ అర్హత పరీక్షల్లో పదిమంది విద్యార్థులు పరీక్ష రాయగా తొమ్మిది మంది విద్యార్థులకు వివిధ గురుకులాలలో సీట్లు సాధించడం జరిగింది. వారిని సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ ఉప సర్పంచ్ నల్లవెల్లి వెంకటయ్య శాలువాలతో సన్మానించడం జరిగింది. అదేవిధంగా ఒకటవ తరగతి నుండి నాలుగో తరగతి వరకు ప్రతిభ కనబరిచి ఎక్కువ మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా నాలుగో తరగతి విద్యార్థులు పాఠశాలను విడిచి వెళుతున్నందున వారికి వీడ్కోలు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిజాంనగర్ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైనటువంటి నిజాంనగర్ గ్రామం మండలంలోని అతి చిన్న గ్రామపంచాయతీ అయినప్పటికీ మా విద్యార్థులు ఉపాధ్యాయులు ఫలితాలలో మండలంలోని అగ్రగామి పాఠశాలగా పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినటువంటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వావిల్ కోల్ ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ కొత్త తండా ప్రధానోపాధ్యాయులు బాలరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర అమరేందర్ సార్, ఉపాధ్యాయులు రవికుమార్ , విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెర" 33వ వార్షికోత్సవ వేడుకలు కరపత్రాన్ని ఆవిష్కరించిన తెర సాంస్కృతిక కళామండలి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 23

"తెర" సాంస్కృతిక కళామండలి 33 వ వార్షికోత్సవ వేడుకల కరపత్రాన్ని ఈరోజు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం 26-04-2026 ఆదివారం సాయంత్రం 7 గంటల నుండి కోదాడలోని జడ్పీ.హెచ్.ఎస్. బాలుర పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ వార్షికోత్సవాల సందర్భంగా "తెర కళా పురస్కారాన్ని" ప్రముఖ గాయకులు,సినీ సంగీత దర్శకులు 'భీమ్స్ సిసిరోలియో' కి "తెర సాహితీ పురస్కారాన్ని" ప్రముఖ గాయకుడు, రచయిత చింతల యాదగిరి,కి అందిస్తున్నట్లు తెర సాంస్కృతిక కళామండలి గౌరవ సలహాదారులు బద్దం భద్రారెడ్డి, పార సీతయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి, సన్మాన కర్తగా సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐ.పీ.ఎస్., తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్, వేనేపల్లి చందర్రావులతో పాటుగా వార్షికోత్సవ వేడుకలకు ప్రముఖ సినీ హీరో జెమినీ సురేష్, నాన్నెందుకో వెనకబడ్డాడు రచయిత, సినీ దర్శకులు ప్రకాష్ నాయుడు, ప్రముఖ జానపద గాయని సింగర్ శిరీష, భిక్షు నాయక్, బొల్లెద్దు శ్రీ పాల్, యాంకర్ సుజశ్రీ, జూనియర్ సూపర్ సింగర్, నేపథ్య గాయిని ధామిని, పలువురు రంగస్థల కళాకారులు, నాట్యాచార్యులు, జానపద కళాకారులు పాల్గొంటున్నారు. మూడు గంటల పాటు అనేక సాంస్కృతిక ప్రదర్శనలతో కళాభిమానులను ఆకట్టుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మీరా,పోలిశెట్టి బ్రహ్మం, పాలూరి సత్యనారాయణ, యాకూబ్, దర్శకులు తిరూప్, పురుషోత్తం, కోలా శ్రీనివాసరావు, డాన్స్ మాస్టర్ నాగేశ్వరరావు, సతీష్, మొదలగు వారు పాల్గొన్నారు.





# శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు.






## సూర్యప్రభ వాహనం హంస వాహనం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన తదుపరి చతు స్థానార్చన జరిపి ఉదయం అమ్మవారిని సూర్యప్రభ వాహనం పైన సాయంకాలం హంస వాహనం పైన ఊరేగింపు జరిపారు. “జయచంద్ర దివాకరనేతధలే” అని శాస్త్రాలు అమ్మవారిని స్తుతిస్తున్నాయి. సూర్యచంద్రులకు అమ్మవారు నేత్రములుగా కలిగి ఉన్నదని దీని అర్థం. ప్రకాశానికి ప్రతీక సూర్యుడు. “ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ అని పురాణాలు చెబుతున్నాయి. సూర్యప్రభ వాహనం మీద సేవింప బడుతున్న అమ్మవారిని దర్శించిన భక్తుల జీవితం దేదీప్యమానంగా ఉంటుంది. మంచి ఆరోగ్యం, కీర్తి ప్రతిష్టలు కలుగుతాయి. నేత్రరోగాలు పోతాయి, అంతరదృష్టి, బాహ్యదృష్టి బాగా పనిచేస్తాయి. హంస జ్ఞానానికి ప్రతీక, పాలలోని నీళ్ళను వదిలేసి కేవలం పాలు మాత్రమే స్వీకరిస్తుంది హంస. దీన్నే క్షీరవీర న్యాయం అంటారు. హంస వాహనం మీద ఊరేగింపబడుతున్న అమ్మవారిని సేవించిన వారికి విరక్షణా జ్ఞానం బాగా పెరుగుతుంది. తద్వారా ధర్మాధర్మ విచక్షణ కలిగి సమాజ హితముగా ప్రవర్తిస్తారని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. సూర్యచంద్రులు దివారాత్రములకు అధిపతులు, సూర్యుడు జగత్తుకు వెలుగు ప్రసాదిస్తూ అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న జీవులను తరింపజేస్తాడు. పగలంతా తమ విధ్యుక్త ధర్మ నిర్వహణలో అలసియున్న జీవులకు చంద్రుని వెన్నెల చల్లదనం స్వాంతన చేకూరుస్తూ గాఢ నిద్రను అందించడమేగాక అలసట నివారించి శక్తిమంతులను జేస్తుంది. ఆ దివారాత్రములకు అధిపతులైన సూర్యచంద్రులను నేత్రములుగా ధరించి నకల ప్రాణుల జీవన వ్యవహారాలను నియంత్రిస్తుంది. జగన్మాత.

గురువారం కార్యక్రమాలకు తెలంగాణా ముదిరాజ్ మహాసభ వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈ రోజు కార్యక్రమాలలో తెలంగాణా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా॥ బండా ప్రకాష్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పల్లె అశోక్ , వరంగల్ మహానగర అధ్యక్షులు బయ్యస్వామి , ప్రధాన కార్యదర్శి శ్రీ పులిరజనీకాంత్ , డా॥ అలేటి కృష్ణ- వర్ధిక, బున్న మల్లేషం, ముదిరాజ్ నాయకులు శ్రీ పిట్టల సత్యనారాయణ, శ్రీ చొప్పరి సోమయ్య, కార్పోరేటర్ శ్రీ చింతాకుల అనిల్, మాజీ కార్పోరేటర్ అరుణ శ్రవణ్, భయ్యా శోభన్, రాజమొగిలి, సంపత్, ఉమేష్, మధు, కుమారస్వామి, మాజీ జెడ్.పి.టి.సి పిట్టల



శ్రీలత , మాధవి, శ్రీమతి స్వాతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.సాయంకాలం హంస వాహన సేవ ఉభయదాతలు తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు మోతుకూరి రామేశ్వర్రావు-మయూరి మరియు చైర్మన్ శ్రీ వెన్నంపెల్లి జగన్మోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది.

### రైతులకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నాం.

### కాపులకానిపర్తి ఎఫ్ ఏ సి ఎస్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన.

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



గురువారం సంగెం మండలం కాపులకానిపర్తి ఎఫ్ ఏ సి ఎస్ కార్యాలయం నందు వరి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తోందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే కనీస మద్దతు ధర క్వింటాల్ కి 2400 రూ లభిస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

# ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.

### ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

### ఆర్టీసీ కార్మికులు ఎవరు ఆత్మ హత్యలకు పాల్పడవద్దు.

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ఆర్టీసీ డిపోలో పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు తమ డిమాండ్ల సాధన కోసం పెద్ద ఎత్తున సమ్మె చేపడుతున్న క్రమంలో శంకర్ అనే డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోవడం మరి దారుణమని ఈ ఆత్మహత్య కు కారణమైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులకు సమాధానం చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఆర్టీసీ డిపో లో పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ఆర్ టి సి జేఏసీ ఇచ్చిన సమ్మె పిలుపుమేరకు నర్సంపేటలో ఈనెల 22 నుండి పెద్ద ఎత్తున సమ్మె ఆందోళన చేపట్టారు. ఈ సమ్మె చేపడుతున్న క్రమంలో రెండో రోజు 23న సమ్మె లో భాగంగా బోళా శంకర్ గౌడ్ అనే డ్రైవర్ తమ డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మనోవేదనకు గురై తన వంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణం అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆర్ టి సి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్ టి సి డిపో ముందు డ్రైవర్ శంకర్ గౌడ్ చేసుకున్న ఆత్మహత్య యత్నానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. ఆర్ టి సి కార్మికులు ఎవరు ఆత్మహత్య ప్రయత్నం చేయవద్దని చేతుల జోడించి వేడుకొంటున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులతో తక్షణమే చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టింపులకు పోయి ఆర్టీసీ కార్మికుల జీవితాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మేకల దొంగలను వెంటనే పట్టు కొని బాధితునికి న్యాయం చేయాలి.

### బిజెపి నాయకులు కర్నె రవీందర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

దొడ్డిలో దూరి మేకలు అపహరించిన దొంగలను గుర్తించి బాధితునికి న్యాయం చేయాలని బీజేపీ జిల్లా నాయకులు, రంగశాయిపేట కాలనీల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కర్నె రవీందర్ డిమాండ్ చేశారు. నగరంలోని రంగసాయిపేట యాదవ వాడకు చెందిన పిట్టబోయిన ప్రసాద్ కొమరయ్య లకు చెందిన మేకల దొడ్డిలోకి మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి తాళం పగలగొట్టి రూపాయలు రెండు లక్షల విలువ గల పది మేకలను ఎత్తుకెళ్లారు ఈ సందర్భంగా గురువారం బీజేపీ నాయకులు కర్నె రవీందర్ బీఆర్ఎస్ నాయకులు కొంతం మోహన్ నిమ్మల సదానందం కొమురయ్య ప్రసాద్ లను పరామర్శించారు చోరీ జరిగిన సంఘటన గురించి తెలుసుకున్నారు. ఉపాధి లేక స్వయం ఉపాధిగా మేకలు పెంచుకుంటే దొంగల పాలు కావడం పట్ల కొమరయ్య కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతిలో ఉందని కర్నె రవీందర్ తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే స్థానిక మిల్స్ కాలనీ పోలీసులు విచారణ చేపట్టి దొంగలను గుర్తించాలని కోరారు. ప్రజలతో పాటు ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. బాదిత కుటుంబాన్ని ఓదార్చి వారికి త్వరగా న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.





# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు.

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన పాత్రికేయులశీదరికీ అక్రిడిటేషన్ లు అందజేస్తామని వరంగల్ జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సత్యశారద తెలిపారు. వరంగల్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ ఛాంబర్లో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వ వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ కోసం చేసుకున్న వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ప్రయత్నించాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని, నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2026-2028 సంవత్సరానికి నూతన కార్డులు జారీచేసే కార్యక్రమాన్నీ ప్రారంభిస్తామన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు మంజూరు చేయడానికి ప్రతిపాదించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని ఆమె పేర్కొన్నారు .ఎవరు కూడా ఆందోళనకు గురి కాకుండా జర్నలిస్టులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని జర్నలిస్టులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ ప్రేమలత, వరంగల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శ్రీరాశీ రాశీచందర్, మెండు రవీందర్, దొంతు నవీన్, బో డిగ శ్రీనివాస్, మట్టా దుర్గాప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల సోమేశ్వర్, హుస్సేన్ పాషా బొల్లపల్లి రాజు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ కరాటే పోటీలకు కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థి ఎంపిక

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఆదిత్య సాయి అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని పాఠశాల కరస్పాండెంట్ క్రాంతి కుమార్ తెలిపారు.వచ్చే నెల మే 28వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు నేపాల్ దేశంలో నిర్వహించనున్న అంతర్జాతీయ కరాటే పోటీలలో, ఆదిత్య సాయి అండర్-14, -35 కిలోల విభాగంలో కటా మరియు కుమిటే విభాగాలలో పాల్గొననున్నాడు. దేశానికి ప్రతిష్ట తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, కోచ్ ప్రసన్న , క్రీడాకారుడు ఆదిత్య సాయిను పాఠశాల కరస్పాండెంట్ క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ అర్చన అభినందించారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# నేటి శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో

### కురుమ కుల బాంధవులు అధిక సంఖ్యతో పాల్గొనాలి.

### వరంగల్ జిల్లా కురుమ సంఘం కన్వీనర్, కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి బద్వీశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 24 వ తారీకు శుక్రవారం రోజున సాయంత్రం జరుగు శేష వాహన సేవ కార్యక్రమానికి కురుమ కుల బంధువులందరూ హాజరు కావాల్సిందిగా వరంగల్ జిల్లా కురుమ సంఘం కన్వీనర్ మరుపల్ల రవి కోరి నారు బ్రహ్మోత్సవాలలో మన కురుమలకు శేష వాహన సేవ కార్యక్రమములో పాల్గొనుటకు ప్రధాన అర్చకులు శేషు అయ్యగారు ధర్మకర్తల మండలి అవకాశం కల్పించినందున పెద్ద ఎత్తున కురుమ కులస్తులు పాల్గొని భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు పొందగలరని కోరుచున్నాను సాయంత్రం ఐదు గంటలకుకీర్తి గార్డెన్ నుండి భద్రకాళి దేవాలయం వరకు డోల్ల చప్పులతో ఊరేగింపుగా బయలుదేరును ఇట్టి సమావేశంలో కురుమ సంఘం నాయకులు ఏర కోటేశ్వర్ కోరె కృష్ణ మండల హరీష్ చీర అశోక్ గౌడ శ్రీను మురికి రాజు జినుక రమేష్ మరుపల్ల ఈశ్వర్ ప్రసాద్ కోరె నాగరాజు మండల సీతారాములు కంచ మల్లయ్య మరుపల్ల గౌతం లు పాల్గొన్నారు.



# నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్ సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆర్టీసీ డిపో డ్రైవర్ నర్సంపేటలో బస్టాండ్ లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థలాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారుల కలసి పరిశీలించారు. ఈ సందర్బంగా సంఘటన జరిగిన తీరును పోలీస్ కమిషనర్ సంబందించిన పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, స్పెషల్ బ్రాంచ్, నర్సంపేట ఏసీపీలు జితేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఇన్స స్పెక్టర్ ముస్క శ్రీనివాస్, సిఐ లు శ్రీనివాస్, సాయి రమణ, దుగ్గొండి ఎస్.ఐ రణధీర్ వున్నారు.



# నేడు రుద్రంగి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి రేపు (శుక్రవారం) శంఖుస్థాపన చేయనున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ గురువారం పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతులమీదుగా ఈ శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ శ్రీనివాసులు, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ రమేష్ ఎస్సైలు మోతీరాం, రమేష్ యాదగిరి, పోలీస్ హౌసింగ్ బోర్డు ఏఈ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్)గా భాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డి

### మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ని కలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్)గా చైతన్య రెడ్డి, ఐపిఎస్. తేది:22.04.2026న బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్. కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.చైతన్య రెడ్డి, ఐపిఎస్. 2022 బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలో కామారెడ్డి జిల్లా ఏఎస్పీగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని తెలిపారు.

# నాలుగు జిల్లాల చెత్తతో హుజురాబాద్ భవిష్యత్తును బొంద పెడతారా.







### డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ఆరోగ్యాలపై , పర్యావరణం పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం...

### ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలి కానీ సమస్యలు సృష్టించకూడదు...

### బిజెపి శాసనమండలి సభ్యులు అంజి రెడ్డి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

హుజురాబాద్ రూరల్ మండలం సిర్సపల్లి శివారులో దాదాపు 125 ఎకరాలలో నాలుగు జిల్లాలకు సంబంధించిన చెత్తను ఇక్కడ డంపింగ్ చేయడానికి యార్డు ఏర్పాటు చేస్తే , చుట్టుపక్క గ్రామాలు, హుజురాబాద్ ప్రజలకు, ఈ ప్రాంత భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందని, ప్రభుత్వం నాలుగు జిల్లాల చెత్తతో ఇక్కడ డంపింగ్ యార్డును ఏర్పాటు చేసి హుజురాబాద్ భవిష్యత్తును బొంద పెడతారా అని బిజెపి శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. గురువారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ బిజెపి నేతలతో కలిసి ఎమ్మెల్సీ అంజిరెడ్డి డంపింగ్ యార్డ్ స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరికాదని, ప్రజల అభీష్టానికి అనుగుణంగా పనిచేయాల్సిన ప్రభుత్వం తమకు తోచినట్టు వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. నాలుగు జిల్లాల చెత్తను తీసుకొొచ్చి ఒక్క ప్రాంతంలో వేస్తే ఇక్కడి ప్రజల పరిస్థితి ఏంటి.? వాళ్లు ఎలా జీవిస్తారు..? వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతుల పరిస్థితి ఏంటి..? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయంలో మొండిగా నిర్ణయం తీసుకొని ఇక్కడి ప్రాంతంలో యార్డ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం భావ్యం కాదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ, కీడు, హాని తలపెట్టే కార్యక్రమాలు చేపట్టవద్దన్నారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ ప్రాంత ప్రజలను బాధ పెడుతుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమస్యలను సృష్టించడం సరికాదన్నారు.. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామనే ప్రకటన, నిర్ణయంతో హుజురాబాద్ ప్రాంతంలో నెల రోజులుగా గందరగోళ పరిస్థితులు వచ్చాయన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వద్దని నెల రోజులుగా ప్రజలు ఆందోళలు నిరసన కార్యక్రమాలు, రిలే నిరాహార దీక్షలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా మొండి వైఖరి తోనే ఉండడం సరికాదన్నారు.. ప్రజలంతా ఒక్కటై, అన్ని పార్టీలు ,అన్ని సంఘాలు ఒక్కటై జేఏసీగా ఏర్పడి ముక్తకంఠంతో నినదించిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా మొండి వైఖరిని మార్చుకొని ,డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలన్నారు. విత్తన కేంద్రంగా ఉన్న ఈ హుజురాబాద్ ఏరియాలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ఏంటి? అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు, తుర్పాటి రాజు, పారిపెల్లి కొండాల్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఇళ్ళంతకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్స్,మొలుగురి సుమలత, పంజాల మనోజ్ దామర అనూష తూర్పాటి లక్ష్మీ దుర్గ కొండ ప్రశాంతి కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్ బిజెపి సీనియర్ నాయకులు పైల్ల వెంకట్ రెడ్డి గంగిశెట్టి ప్రభాకర్ ,తూముల శ్రీనివాస్ ,నరాల రాజశకర్ తిప్పబతిని రాజు, యాంశాని శశిధర్, సబ్బని రమేష్, అనురాగ్,మంచికట్ల మురళీ, పడారి సుమన్, గంట సంపత్, కొలిపాక వెంకటేష్, ఇనుగొండ తిరుపతిరెడ్డి, వెంకట్రావు, బైరెడి సంపత్ రెడ్డి, సహదేవ్ క్యాస వెంకటేష్,ఎర్ర శ్రీదర్,నల్ల అజయ్,పద్దం విజయ్, నగేష్,నాయకులు , కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు..

# కేంద్రంలో గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

### 27న 'గో గౌరవ ఆహ్వాన్ అభియాన్'

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోవుల సంరక్షణ చేపట్టాలని, దేశంలో గోవధను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న 'గో గౌరవ ఆహ్వాన్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఛైర్మన్ జస్మత్ పటేల్, గోవత్స ఫౌండేషన్ అధ్యక్షుడు మురళీ మనోహర్ పల్లోడ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఛైర్మన్ జస్మత్ పటేల్, గోవత్స ఫౌండేషన్ అధ్యక్షుడు మురళీ మనోహర్ పల్లోడ్ మాట్లాడుతూ.. 'గౌ' సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్' కింద, గోమాతకు రాష్ట్రమాత, రాష్ట్ర ఆరాధ్య రాజ్యాంగ హోదాకల్పించాలని కోరారు. కేంద్రంలో గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఒక ఏకీకృత కేంద్ర చట్టాన్ని రూపొందించాలని కోరుతూ 27న సోమవారం నాడు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల గవర్నర్లకు, ముఖ్యమంత్రులకు వినతిపత్రాన్ని సమర్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ ప్రచారం ఏ రాజకీయ పార్టీకి, సంస్థకు, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, ఇది గోమాత సేవ, రక్షణ, గౌరవానికి అంకితమైనదని వారు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత ప్రభుత్వాలు 65 ఏళ్లలో కూడా సాధించలేని చారిత్రాత్మక కార్యాలు సాధించబడ్డాయని జస్మత్ పటేల్ అన్నారు. ఇది మోదీ యొక్క అచంచలమైన దేశభక్తి, ఉక్కు సంకల్పం, అద్భుతమైన సామర్థ్యం వల్లే సాధ్యమైందని తెలిపారు. అయోధ్యలో శ్రీరాముని ఆలయం, కాశీ విశ్వనాథ ఆలయ నిర్మాణం, కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణ, జమ్మూ కాశ్మీర్ ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం పట్ల ప్రధానికి ఉన్న సంకల్పానికి సనాతనులందరూ తలవంచుతారని అన్నారు. భారతీయ ఆవు మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి సజీవ చిహ్నం. ఆవుకు రక్షణ లేనంత కాలం, మన సాంస్కృతిక సమగ్రత అసంపూర్ణంగానే మిగిలిపోతుందని పేర్కొన్నారు. భారతదేశ ఆధ్యాత్మిక తేజస్సును పునరుజ్జీవింపజేసినట్లే, కేంద్ర చట్టం ద్వారా ఆవుకు రక్షణ, జాతీయ గౌరవం కల్పించడం ద్వారా భారతదేశ సాంస్కృతిక పునరుజ్జీవనం అనే ఈ గొప్ప త్యాగాన్ని ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి చేయగలరనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు. సరిహద్దుల గుండా జరిగే అక్రమ రవాణా, క్రూరమైన వధ, వీధుల్లోని ఆవుల దుస్థితి చూసి ప్రతి సనాతన భారతీయుడి హృదయం విలపిస్తోందన్నారు. ప్రధాని పనితీరు ఎల్లప్పుడూ నిశ్చయాత్మకంగా, ఫలితాత్మకంగా ఉంటుంది, అందుకే యావత్ దేశం ప్రధాని వైపు ఆశతో చూస్తోందన్నారు. ప్రధాని నాయకత్వంలో ప్రతి భారతీయుడు ప్రతిజ్ఞ చేసిన రాజ్యాంగ గౌరవం, ఆచంచలమైన రక్షణ, సరైన సేవ ఆవుకు లభిస్తాయని దేశానికి పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. పశువులు కేవలం విశ్వాసానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, అవి భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని సిఏ మురళీ మనోహర్ పల్లోడ్ అన్నారు. ప్రధానమంత్రి ఆత్మనిర్భర భారత్ కల ఎప్పుడైతే పూర్తిగా సాకారమవుతుందో అప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుందని అన్నారు. ఆహార ప్రదాతలైన రైతులు, రసాయన ఎరువులు విషచక్రం నుండి విముక్తి పొంది. గోవుల ఆధారిత సహజ వ్యవసాయాన్ని స్వీకరిస్తారని అన్నారు. ఇది నేల సారవంతాన్ని పునరుద్ధరించడమే కాకుండా, ప్రతి భారతీయునికి సాత్విక ఆహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యకరమైన, వ్యాధి రహిత భారతదేశానికి మార్గం సుగమం చేస్తుందన్నారు. బలమైన నాయకత్వంలో.పశువుల సంరక్షణ, దేశ ఆహార భద్రతకు, గ్రామీణ శ్రేయస్సుకు కొత్త దిశను అందిస్తుందన్నారు. రిదేష్ జాగీర్దార్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 'గౌ' సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్' కింద ఏప్రిల్ 27న 5 వేల మండల




కార్యాలయాల్లో వినతిపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ 'గౌ సమ్మాన్' ఆహ్వాన్ అభియాన్' కింద, దేశంలోని సుమారు 780 జిల్లాల్లోని ప్రతి జిల్లా కేంద్రంలో ముగ్గురు సాధువులు, ముగ్గురు గోవుల ప్రేమికులు పాల్గొని, ఆయా జిల్లాలోని ఇతర గోవుల ప్రేమికులు.. సాధువులు, గోరక్షకులతో అనుసంధానం చేస్తారని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం ఏ సంస్థ, సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడదని పేర్కొన్నారు. ప్రధాన పోషకురాలు వేద లక్షణ గౌ మాత అధ్యక్షుడు నంది బాబా (వృషభ)కు ఇది అంకితం చేయబడుతుందన్నారు. ప్రచార కార్యక్రమంలో ఏ సాధువు, మహంత్, నాయకుడు, నటుడు, కార్యకర్త యొక్క ఫోటో, పోస్టర్, బ్యానర్, హోర్డింగు ఏర్పాటు చేయరని తెలిపారు. కార్యక్రమంలో తరుణ్ మెహతా, బద్రివిశాల్ లోయా, బాల స్వామి బండారి, కె. రమేష్, తదితరులు పాల్గొనారు.

# యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ లో..కిడ్నీ చికిత్స అరుదైన రికార్డు.

### డాక్టర్ జశ్వంత్ చల్లా..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



హైదరాబాద్లోని యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ చికిత్స విభాగంలో అరుదైన రికార్డును నెలకొల్పింది. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర చక్రవర్తి మరియు వారి బృందం ఇప్పటి వరకు 346 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా నిర్వహించి, ఎంతో మంది బాధితులకు పునర్జన్మ ప్రసాదించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్య నిపుణులు కిడ్నీ మార్పిడిలో తాము సాధించిన విప్లవాత్మక పురోగతిని వివరించారు. సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్త గ్రూపులు కలవడం ప్రధానం. అయితే, యశోద హాస్పిటల్స్ బృందం బ్లడ్ గ్రూప్ వేరుగా ఉన్న రోగులకు విజయవంతంగా కిడ్నీ మార్పిడి నిర్వహించి, ప్రస్తుతం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేలా చేయడంలో విజయం సాధించింది.వయోభారంతో సంబంధం లేకుండా చికిత్స: శస్త్రచికిత్సల విషయంలో వయస్సు ఒక అడ్డంకి కాదని యశోద.. వైద్యులు నిరూపించారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులలో కూడా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంటింగా పూర్తి చేసి, వారి ఆయుష్షును పెంచడంలో కీలక పాత్ర పోషించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ఈ మైలురాయిని చేరుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సందర్భంగా డాక్టర్ జశ్వంత్ చల్లా మాట్లాడుతూ... "కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులకు డయాలసిస్ అనేది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. కానీ, కిడ్నీ మార్పిడి వల్ల రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయి. మా బృందం సాదించిన ఈ 346 ట్రాన్స్ ప్లాంట్లు కేవలం సయ్యి మాత్రమే కాదు, 345 కుటుంబాల్లో నిండిన వెలుగులు, రక్త గ్రూపులు వేరైనా కిడ్నీ మార్పడి సాద్యమే అన్ని అవగాహన ప్రజల్లో పెరగాలి." అని పేర్కొన్నారు.

# శ్రీ మోహినికుంట మల్లిఖార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**రెండు సంవత్సరాల తర్వాత ఆలయ హుండీ లెక్కింపు**

**అగ్రహారం ఆలయ ఈఓ ఉడుతల వెంకన్న పర్యవేక్షణ.**

**మొత్తం ఆదాయం రూ.2,39,557: 00 లు.**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ మోహినికుంట మల్లిఖార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు జరిగింది అగ్రహారం ఆలయ ఈఓ ఉడుతల వెంకన్న పర్యవేక్షణ..మొత్తం ఆదాయం రూ. 2,39,557: 00లు. హాజరైన సర్పంచ్ మరాఠీ మల్లిక్, ఉప సర్పంచ్ పూడూరు జీవన్ రెడ్డి అందరు వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ ఎర్రము రామిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నక్క గంగాధర్, బైరగోని రమేష్ మరియు కమిటీ సభ్యులు ఒగ్గు పూజారులు గ్రామస్థులు పాల్గొన్నారు. కాగా పలు వివాదాల నేపథ్యంలో హుండీ ఆదాయాన్ని ఆలయ బ్యాంకు ఖాతాలో జమచేయనున్నట్లు ఈఓ ఉడుతల వెంకన్న స్పష్టం చేశారు





# పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారం,జల్లాపల్లి తాండ గ్రామాలలో పశు వైద్య శిబిరం.

కోటగిరి, ఏప్రిల్ 23, నీలగిరి వార్త ప్రతినిధి.

పోతంగల మండలంలోని, జల్లా పల్లె , జిల్లా పల్లి తండా, గ్రామాలలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవులకు గేదె జాతి 3 నెలల పైన వయసు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాల పంపిణీ చేయటం జరిగింది కార్యక్రమంలో పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ సర్పంచులు షేక్ దస్తగిరి, ధరావత్ రాజు, పశువైద్యులు డాక్టర్ సురేష్ కుమార్, పశు వైద్య సిబ్బంది సుధీర్ గౌడ్ ,అటెండర్లు భూమేష్,, సతీశ్, భాస్కర్ ,గోపాల మిత్ర నగేశ్, ఇంకా పశు పెంపకందార్లు తదితరులు పాల్గొన్నారు.



# బావుసాయిపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఉప సర్పంచ్ తిక్కల నవీన్ వార్డు సభ్యులు ఊరడి రమేష్, నక్క ఎల్లయ్య గారు పాల్గొన్నారు.అలాగే మహిళా సంఘ పెద్దలు, మహిళలు, గ్రామ రైతులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ కొనుగోలు కేంద్రం ద్వారా స్థానిక రైతులకు తమ వరి ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునే సౌకర్యం కలగనుంది తెలిపారు



# స్తంభంపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**ముఖ్య అతిథిగా సర్పంచ్ బొంగోని అశోక్**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో స్తంభంపల్లి అంగన్వాడి కేంద్రంలలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఏఎల్ఎంఎస్సి మీటింగ్ నిర్వహించారు ఐసిడీఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ నిర్మల ఆదేశాల మేరకు బుధవారం రోజున సర్పంచ్ బొంగోని అశోక్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు వెంకటేష్ తిరుపతి శ్రావణ్ కళ్యాణ్ మధుకర్ అనిల్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఏఎల్ఎంఎస్సి మీటింగ్ నిర్వహించారు మరియు పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్తంభంపల్లి అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి ఆశ వర్కర్ ఆయా తల్లులు పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ భగీరథ మహర్షికి జిల్లా కలెక్టర్ ఘన నివాళి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**జిల్లా సమీకృత కార్యాలయంలో వేడుకలు**

శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ముందుగా శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, కుల సంఘం ప్రతినిధులు జిల్లా బీసీ హాస్టల్ వార్డెన్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు ప్రగతి పత్రాల అందజేత

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాల పాసైన అన్ని తరగతులు విద్యార్థులకు ప్రగతి పత్రాలను గోల్డ్. సిల్వర్ మెడల్స్ ప్రశంసా పత్రాలను ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మరియు గ్రామ సర్పంచ్ బొడిగే లావణ్య అనిల్ అందజేసి తరగతిలో మొదటి, రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉత్తీర్ణత పొంది పై తరగతులకు వెలుతున్న విద్యార్థులు క్రింది తరగతులలో మంచి ప్రావీణ్యత పొంది కృతాకృతులు కావడం చాలా అనందాన్ని ఇస్తుందని మంచి ఫలితాలే కాదు మంచి క్రమశిక్షణ కలిగి మేదో సంపత్తిని పెంపొందించుకుని ఉన్నత శిఖరాలు అదిరోహించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు వేసవి కాలంలో ఎండలో తిరగకుండా జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, వినూతన కార్యక్రమాల పట్ల తర్ఫీదు పొందాలని అన్నారు పోన్ కి అడిక్ట్ కాకుండా ఉండి వ్యక్తిత్వాన్ని పెంపొందించే ఆన్లైన్ క్లాస్ లు పైతరగరులకు సంబందించిన క్లాస్ లు వినాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మ, ఎగోళం మాదవి, యాస నవ్య, అయేషా ఉప సర్పంచ్ శనిగరపు స్వామి. లింగంపల్లి సత్యం విద్యార్థులు పాల్గొన్నారు




# పోటీల సందడిలో తంగళ్లపల్లి మైనార్టీ విద్యాసంస్థలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని మైనార్టీ విద్యాసంస్థల్లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా గురువారం పలు పోటీలు నిర్వహించారు.మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో చిత్రలేఖనం, క్విజ్, వాదప్రతివాద పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రతిభ చాటుకున్న విజేతలకు మైనార్టీ ఉర్దూ అధికారి ఐషా తలత్, ప్రిన్సిపల్ ఉరూసా ఫాతిమా బహుమతులు అందజేసి అభినందించారు.ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం విశేషంగా నిలిచింది.విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల పాత్రను గుర్తిస్తూ వారిని గౌరవించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉరూసా ఫాతిమా, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.





# శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి లక్షవిరాళం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి మరియు విస్తరణ పనుల కోసం భక్తులు ఉదారత చాటుకున్నారు. హైదరాబాద్, చింతల్ (హెచ్ఎంటీ) నివాసులైన నీలారపు పద్మజ శివకుమార్ దంపతులు స్వామివారి సేవలో భాగంగా రూ. 1,00,016/- (లక్షా పదహారు రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ విరాళానికి సంబంధించిన నగదును దేవస్థానం ఏఈఓ జి.శ్రావణ్ కుమార్ కు అందజేశారు. ఆలయ పురోభివృద్ధికి భక్తులు ఇలా ముందుకు రావడం పట్ల ఆలయ అధికారులు హర్షం వ్యక్తం చేశారు ఇచట ఆలయ జూనియర్ అసిస్టెంట్ మమత ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

